వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం12, డిసెంబర్ , 2023 16 పేజీలు




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



16లో..

# హన్మకొండలో మాయమవుతున్న ప్రభుత్వ స్థలాలు



2 లో..

- హంటర్ రోడ్డు పక్కన గల గుట్ట స్థలాలు గుటుక్కు
- రాత్రికి రాత్రే కమర్షియల్ షెడ్ల నిర్మాణం
- ఒక చదరపు గజం ధర లక్ష50 పైన్నే
- కబ్జా చేసిన స్థలం రూపాయలు కోట్లల్లోనే
- ఓ మాజీ, ప్రస్తుత కార్పొరేటర్ల హస్తం...?
- హన్మకొండ కలెక్టర్ గారు భూములను కాపాడాలని స్థానికుల వేడ్కోలు..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: హన్మకొండ హంటర్‌రోడ్డు జూపార్కు ఎదురుగా మెయిన్‌రోడ్డు పక్కన గల ప్రభుత్వ గుట్ట స్థలాలు రాత్రికి రాత్రే మాయం అవుతున్నాయి. రూపాయలు కోట్లలో విలువ చేసే గుట్టను కరిగించి కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికి సంబంధిత రెవిన్యూ కూడా కార్పొరేషన్ అధికారులు పట్టంచుకోక పోవడం శోచనీయమని హన్మకొండ నగర వాసులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ మండల రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 940, 41, 42, 43లలో గల భారీ ప్రభుత్వ గుట్ట స్థలాలను భూకబ్జాదారులు గత 15 సంవత్సరాలుగా కరుగదీస్తూ అధికారులు, అధికార పార్టీల ఎమ్మెల్యేల అండదండలతో సర్వే నెంబర్లు మారుస్తూ సబ్ రిజిస్ట్రార్స్‌ను మేనేజ్ చేస్తూ రిజిస్ట్రేషన్లను సైతం చేయించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టి కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను భూబకాసరులు గుట్టలను సైతం మింగేస్తున్నారు.

## నేటి నుండి గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె



2 లో..

- కనీస వేతనాలు, వేతన సవరణకు డిమాండ్
- నేటి నుండి డివిజన్ కేంద్రాల్లో నిరవధిక సమ్మె
- నిలువనున్న తపాల శాఖ సేవలు

భూపాలపల్లి, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న తపాల శాఖ ఉద్యోగులు మంగళవారం నుండి సమ్మె బాట పట్టారు. దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తపాల శాఖ సేవలు మంగళవారం నిలవనున్నాయి. దేశంలోని సుమారు 3 లక్షల 60 వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగులు ఈనెల 12 నుండి నిరవధిక సమ్మెకు జేఏసి పిలుపు ఇవ్వగా తపాల శాఖ సేవలు ఎక్కడికక్కడే నిలిచిపోనున్నాయి.



2 లో..

## ప్రమాదకరంగా జీడివాగు బ్రిడ్జి

- రోడ్డు ధ్వంసమై రాడ్లు తెలాయి
- వాహనదారులకు ప్రమాదకరంగా రోడ్డు
- పట్టించుకోని అధికారులు
- కూతవేటు దూరంలో ఐటీడీఏ
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న వాహనదారులు

మంగపేట డిశంబర్11, ప్రభాతవార్త: మంగపేట నుండి హైద్రాబాద్, వరంగల్‌కు ఓవర్ లోడ్‌తో ఇసుక లారీలు వందలాదిగా వెళ్ళుతుండటంతో రోడ్లు ఎక్కడి కక్కడ గుంతల మయంగా మారుతున్నాయి. ఏటూర్‌నాగారం రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. జీడివాగు పై రోడ్డు కొట్టుకుపోయి రాడ్లు బయటకు వచ్చి ప్రమాధకరంగా మారాయి.

# హన్మకొండలో మాయమవుతున్న ప్రభుత్వ స్థలాలు

(మొదటి పేజీ తరువాయి..)

గత ఆరు నెలల క్రితం కొందరు కబ్జాదారులు 600 గజాల గుట్ట స్థలాన్ని చదును చేసి పట్టా భూములైన పక్కన గల భూముల సర్వే నెంబర్లను మార్చి డాక్యుమెంట్లను తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి ఒక లబ్ధిదారునికి అమ్మగా ఇటీవలనే రెవిన్యూ అధికారులు వాటిని కూల్చారు. కాగా ఎన్నికల హడావుడిలో అధికారులు ఉండగా ఇదే అదునుగా భావించి కూలగొట్టిన స్థలాల్లోనే మళ్లి నిర్మాణాలు చేపట్టారు. కాగా ఓ మాజీ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్లు తామేమి తక్కువ అన్నట్లుగా రాత్రికి రాత్రే చెట్లు బండలను తొలగించి కబ్జా చేసి కమర్షియల్ షెడ్లను నిర్మించారు. అక్కడ ఒక గజం స్థలం ఒక లక్ష 50వేల రూపాయల పైన ధర పలుకుతుంది. కాగా మరికొందరు గూడు లేని నిరుపేదలకు ఎంచుకొని బండకొట్టే ఒడ్డరిలను బినామీలుగా పెట్టుకొని వంద నుండి 80 గజాలలోపు అక్రమంగా రూములను నిర్మించి నిరుపేదలకు బూచిగా చూపిస్తూ ఆక్రమించుకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మేయిన్ రోడ్డు గల జేఎస్ హైస్కూల్ పక్కనే జూపార్కు ఎదుటనే ప్రభుత్వ గుట్టభూములు రాత్రికి రాత్రమే మాయం అవుతున్నప్పటికి అధికారులు ఎవరు కన్నెత్తి చూడక పోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఆక్రమణలకు పాల్పడిన వారు అధికార పార్టీ నేతలా, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన నేతలా..? ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా మారిన నేతలా..? అనే చర్చ హన్మకొండ నగరంలో జోరందుకుంది.

**ఇట్టి స్థలం గతంలోనే పేదలకు కేటాయించబడినట్లుగా ప్రచారం....**

కాగా హన్మకొండ న్యూశాయంపేట పరిధిలోని గూడులేని నిరుపేదలు నివాస స్థలాల కోసం 2005లో అప్పటి జిల్లా కలెక్టర్ శివశంకర్‌కు దరఖాస్తు చేసుకోగా 80, 80 గజాల చొప్పున హన్మకొండ ఎంఆర్వో ద్వారా నివాస స్థలాలను కొందరు నిరుపేదలకు కేటాయించినట్లు తెలుస్తోంది. కాగా అట్టి లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపడుతామని అక్కడికి వెళ్లగా భూకబ్జాదారులు, అధికార పార్టీ నేతలు వారిని బెదిరించి తరిమినట్లు తెలుస్తోంది. కాగా వారు అధికారుల చుట్టు తిరిగి వేసారి నివేసన స్థల పట్టాలు ఉన్నప్పటికి గజం జాగ కూడా నోచుకోలేదని బాధితులు ప్రభాతవార్తకు సోమవారం మొరపెట్టుకున్నారు.

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేయదానికి సిద్ధమవుతున్న బాధితులు....**

కోట్ల విలువైన భూములను ఆక్రమించి కబ్జా చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదని తమకున్న నివాస స్థల పట్టాలతో ప్రస్తుత హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. కాగా రాత్రికి రాత్రే నిర్మాణ పనులు చేపట్టడం అధికారులకు ముడుపులు ఇస్తూ ఇంటి నెంబర్లు వేయించుకోవడం ఇక్కడ శరామామూలైందని నగర ప్రజలు గుర్రుమీద ఉన్నారు.

**కలెక్టర్ ఎమ్మెల్యే గారు చొరవ చూపండి....**

కాగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఉన్న హన్మకొండలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నప్పటికి పట్టించుకోవడం లేదని ప్రస్తుత హన్మకొండ జిల్లా కలెక్టర్ స్పందించాలని అదేవిధంగా ఇటీవలనే ఎన్నికైనా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వారు ఎన్నికల సమయంలో హన్మకొండ నగరాన్ని కబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామి ఇచ్చారని కలెక్టర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వెంటనే స్పందించి మాయమవుతున్న గుట్ట స్థలాలను కాపాడి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని త్వరలోనే పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్‌ను కలువనున్నట్లు బాధితులు పేర్కొన్నారు. కబ్జాదారాలపై చర్యలు తీసుకోక పోతే కలెక్టరేట్ ముందు ధర్నా సైతం చేస్తామని హన్మకొండ నగర ప్రజలు తెలిపారు.





# ప్రమాదకరంగా జీడివాగు బ్రిడ్జి

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోడ్డు మీద నుండి వెళ్తుతున్న వాహన దారులు ఆందోళన చెందుతున్నారు. కూతవేటు దూరంలో ఉన్న ఐటీడీఏ అధికారులు సైతం పట్టించు కోవడం లేదు. గత 3నెలల క్రితం రోడ్డు మరమ్మత్తుల పేరుతో లక్షలాధిరూపాయలు వెచ్చించినా నాశిరకం పనులతో మళ్ళీ సమస్య మొదటికి వచ్చింది. మంగపేట నుండి ఏటూరునాగారం వెళ్ళుతున్న క్రమంలో జీడివాగు లోలెవల్ బ్రిడ్జి దారునంగా మారింది. రోడ్డు ధ్వంసమైంది ఆరోబడ్డు మీదుగా వెళ్ళాలంటే వాహనదారులకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఇసుక లారీలు వెళ్ళుతుండటంతో రోడ్డు ధ్వంసమైంది ఎక్కడి కక్కడ గుంతలు ఏర్పడ్డాయి రోడ్డు క్రింద ఎన్న ఇసుప రాడ్లు బయటకు తేలాయి. బయటకు రావడంతో ఆవాహన దారులు ఆంధోళ చెందుతున్నారు ఎక్కడ తమ వాహనాలకు ఇసుప రాడ్లు గుచ్చుకుంటాయోనని, ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. గతంలో వర్షాకాలంలో ఇదే విధంగా రోడ్డు ధ్వంసమైతే జిల్లా కలెక్టర్ నిధుల నుండి రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. అయినా ఆసమయంలో రోడ్డుకు నాశిరకంగా పనులు చేయడంతో మళ్ళీ రోడ్డు ధ్వంసమైంది కూతవేటు దూరంలో ఉన్న ఐటీడీఏ అధికారులు నిత్యం అదే రోడ్డు మీదుగా తిరుగుతుంటారు అయినా ఆరోడ్డును పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఒవర్‌లోడ్‌తో వెళ్ళుతున్న ఇసుక లారీలను అధికారులు అదుపు చేయడం లేదు దీనితో రోడ్డు ధ్వంసం అవుతున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆరోడ్డుకు మరమ్మత్తులు చేయించి వాహనదారుల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





## ఇచ్చిన హామీలను నెరవేర్చని మాజీ సీఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన తన్నీరు హరీష్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం శాసనసభ నియోజక వర్గంలోని భద్రాచలం పట్టణానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్దికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవత్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామని, ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేటి నుండి గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

(మొదటి పేజీ తరువాయి..)

8 గంటల పని విధానం, కనీస వేతనాల అమలు, కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తపాలశాఖ ఉద్యోగులు పోరుబాటును ఎంచుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర సంఘాలు కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వంతో ప్రయత్నాలు చేసినప్పటికి పాలక ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవటంతో నిరవధిక సమ్మెబాటకు దిగారు. సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో గల బ్రాంచీ పోస్టాఫీస్‌లలో బట్వాడ, పోస్టల్ స్టాంపుల విక్రయం, ఎన్ఆర్‌జిఎస్ చెల్లింపులు నిలిచిపోనున్నాయి. అంతే కాకుండా ఇతర పొదుపు, ఇన్సురెన్స్, సేవింగ్ ఖాతాలు, రికరింగ్ ఖాతాలు, తపాల భీమా వంటి సేవలను అందిస్తున్నారు. రోజుకు 4 గంటల కన్నా 8 గంటల పాటు పనిచేస్తున్న కనీస వేతనాలు అమలు జరగటం లేదని గ్రామీణ తపాల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇచ్చే వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాకపోవటంతో గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవటం లేదు. పెన్షన్ పెంపుతో పాటు కమలేష్‌చంద్ర కమిటీని అమలు చేయాలని గత కొంత కాలంగా ఉద్యోగులు పట్టుబడుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా వేయిటేజ్, ఇంక్రిమెంట్, 12, 24, 36 సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సురెన్స్ కవరేజి 5 లక్షలకు పెంచాలని, డిపార్ట్‌మెంట్ స్టాప్‌తో సమానంగా జీడీఎస్‌లకు గ్రాట్యూటీ పెంచాలని గ్రామీణ తపాల ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామీణ తపాల ఉద్యోగుల డిమాండ్లు....**

1, గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటల పనివిధానం కల్పించి పెన్షన్‌తో పాటు రెగ్యులరైజ్ చేయాలి

2, 12, 24, 36 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారికి సీనియారిటి ఇంక్రిమెంట్ కల్పించాలి.

3, గ్రూప్ ఇన్సురెన్స్ కవరేజి రూ. 5 లక్షలకు, గ్రాట్యూటీ 5 లక్షలకు పెంచాలి.

4, పెయిడ్ లీవ్స్ 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలి

5, జీడీఎస్ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలి.

6, పెన్షన్ కాంట్రిబ్యూషన్ 3 శాతం నుండి 10 శాతంకు పెంచి, రిటైర్డ్ జీడీఎస్‌లకు హుడాక్ పెన్షన్ మంజూరు చేయాలి.

7, ఇన్‌సెంటీవ్, కమీషన్ పద్దతులు రద్దు చేసి ప్రతి పనికి వర్క్‌లోడ్‌లోకి తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జీడీఎస్‌ల 5 గంటల పనికి సెకండ్ టిఆర్‌సీఏ చెల్లించాలి.

8, వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. బిజినెస్ టార్గెట్ పేరుతో జీడీఎస్‌లను వేదించే పద్దతులను మానుకోవాలని, మొబైల్ ఫోన్‌లను ఉపయోగించాలనే ఒత్తిడిని ఆపివేయాలి.

9, ఫెస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలను అనుసరించాలని బలవంతపెట్టారాదన్నారు.

10, సేవలను విస్తృతం చేయడానికి సత్వరంగా అందించడానికి ఆర్‌ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్టాపీసులకు ఇవ్వాలి.

**తమ న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలి..బొద్దున వెంకటేశ్వర్లు, ఏఐజిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు**



తపాల శాఖలో గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. తపాల శాఖలోని గ్రామీణ ఉద్యోగుల సాధన కోసం ఈనెల 12 నుండి నిరవధిక సమ్మెను తలపెట్టగా కేంద్రంకు సమ్మె ప్రభావంను చూపటం కోసం డివిజన్ కేంద్రాల్లో నిరవధిక సమ్మెతో పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. తపాల శాఖ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మద్దతు పలకాలి.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న పొంగులేటి దంపతులు

ఖమ్మం, ప్రభాతవార్త

బెజవాడ కన కదుర్గమ్మ తల్లిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమా చార శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి, మాధూరి దంపతులు దర్శిం చుకున్నారు. ఆ లయంలో ప్ర త్యేకపూజలు చే శారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖ ంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తొలుత ఆలయ కమిటీ బాధ్యులు మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికారు. శాలువా, మెమోంటోను అందజేసి మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. వీరి వెంట సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కూడా ఉన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి



చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పాముకాటుతో మహిళా మృతిచెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో సాయంత్రం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గొట్టె సూరమ్మ(54) అనే మహిళా వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిందన్నారు. తిరిగి ఇంటికి వచ్చి కట్టెల కోసం వెళ్లిందన్నారు. సమీపంలోనే కట్టెలు తెస్తుండగా ప్రమాధవశాత్త పాము కాటు వేసిందన్నారు. అప్పడికే ఆరోగ్యం క్రమేణా క్షీణించిందన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించేలోపే ఆమె మృతిచెందిందన్నారు. ఆమె మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతురాలికి భర్త కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పొంపొందించాలి



దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలని కంట న్యూ ప్రొఫేషనల్ డెవలప్మెంట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ (సీపీడీ) మెంబర్ మధుసూధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం ఉన్నతి లక్ష్య విద్యాభివృద్ధి కార్యక్రమం అమలుతీరుపై ఉన్నతి స్టేట్ బృందం సోమవారం పరిశీలించారు. ముందుగా విద్యార్థుల తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామార్థ్యం పెంపొందించే విధంగా చేయాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే ముందు మెలుకువలు పాటించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను పత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పాఠ్యప్రణాళికతో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి, ఉన్నతి స్టేట్ బృందం శ్రీధర్, షేక్ అజీజ్, ఉపాధ్యాయులు జనార్ధన్, ఎంఎ అజీజ్, హైమద్, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి ఆసుపత్రి రికార్డులు ఆకస్మిక తనిఖీ



దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను ఫార్మసిస్టు ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిబ్బంది అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, భరత్‌కుమార్, సీహెచ్‌వో సలోమిలు పాల్గొన్నారు.

## సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

హైదరాబాద్ నందు గల ఎమ్మెల్యే నివాస సముదాయం నందు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఎన్నికైన ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్కని మండల అధ్యక్షులు చిటమట రఘు, మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు వీసం నర్సయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్, ఇర్సవడ్ల కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అనంతరం యోగా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపరతిలో నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దైర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణాసౌకర్యం, మందులు అందిస్తుందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమి, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, యూడిసి రవీందర్, ఏఎన్ఎం రజిత, ఫార్మసిస్టు రమణా, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాషా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతీయ బాషా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఇంచార్జి హెచ్ఎం చిదురాల మాధవి ఆధ్వర్యంలో వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ఆధునిక తమిళ కవి అభ్యుదయుడు సుబ్రహ్మణ్య భారతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ఎం మాట్లాడుతూ భారతీయ బాషా దినోత్సవానికి ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందన్నారు. ఇలాంటి వేడుకను ప్రతీయేటా వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు వేముల మమత, కల్వచర్ల మోహన్‌రావు, శశిధర్, గుండేటి బాలాజీరావు, సుందర్, మాధవి తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫారాకు అంతరాయం

చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఇ జోగానంద్ తెలిపారు. ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న కొన్ని విద్యుత్ స్థంబాలను తొలగించి మరికొన్నింటిని పురుద్దరించడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు చెన్నారావుపేటతో పాటు ముగ్ధంపురం ఫీడర్ పరిధిలో సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సహకరించాలన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్లారా తప్పడు ఆరోపణలు మానుకోవాలి



చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

నర్సంపేట ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల తప్పుడు ఆరోపణలను మానుకోవాలని రైతుబందు మండల సమతి కన్వీనర్ బుర్రి తిరుపతి అన్నారు. నర్సంపేటలోని వ్యవసాయ యాంత్రీకరణ, పైలెట్ ప్రాజెక్టు అంతా మోసమని ఏడిఏ శ్రీనివాసరావుపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు చేసిన వాఖ్యలను ఘాటుగా తిప్పికొట్టారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి పది రోజులు గడవక ముందే ఆ పార్టీలోని కొంత మంది వ్యక్తులు ఇలా మాట్లాడటం తగదన్నారు. గతంలో సైతం కాంగ్రెస్ వారు ప్రభుత్వం నుండి సబ్సిడీపై ట్రాక్టర్లు తీసుకున్నారన్నారు. లబ్ధి పొందినప్పుడు జీవోలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు పార్టీలో ఉండి అన్ని రకాల లబ్ధిపొంది మరో పార్టీకి పోయిన వారికి మాజీ ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. మండలంలో గత పాలనను మరిపించే విధంగా అభివృద్ధి పనుల్లో పోటీ పడాలన్నారు. అంతే తప్పా ఉన్నతాధికాకారులను బాధ్యతగల నేతలను విమర్శించడం మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నర్సంపేట ప్రాంతం ప్రశాంతతకు అభివృద్ధికి నిలయంగా మారిందన్నారు. అలాంటిది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇలాంటి వాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి తప్పా ఇలా అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపిలు జున్నుతుల రాంరెడ్డి, కేతిడి వీరారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, ఉప్పరపల్లి ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, ఎం.ఎ.గఫర్, మహేందర్‌రెడ్డి, విజయరామరాజు, సాంబయ్య, నర్సింగరావు, నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పేద మహిళలకు వరంలాంటిది



చెన్నారావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం పేద మహిళలకు వరం లాంటిదని యువజన సంఘాల నాయకుడు బొమ్మెర సతీష్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రవేశపెట్టిన బస్సు సర్వీసును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇలాంటి సౌకర్యం కల్పించడం ఎంతో గర్వకారణమన్నారు. వృదా చేయకుండా మహిళలు తమ అవసరాల కోసం ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినీలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ కాసాని రమేష్, సీనియర్ నాయకులు అందె వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనురెడ్డి, రవికిరణ్, మహేందర్, పరికి మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా..

**-నాపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా**

**-ఎమ్మెల్యే స్వగ్రామం బుద్ధారం శివాలయంలో ప్రత్యేక పూజలు**

**-కార్యకర్తలతో బుద్ధారం నుండి భూపాలపల్లికి విజయోత్సవ ర్యాలీ**

**-పెద్ద ఎత్తున స్వాగతం పలికిన కార్యకర్తలు**



గణపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి నియోజక వర్గానికి వచ్చిన మొదటిసారి తన స్వగ్రామమైన బుద్ధారం గ్రామంలోని శివాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జడ్పీటీసీ పద్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలతో బుద్ధారం గ్రామం నుండి గణపురం గాంధీనగర్ కర్కపల్లి, చెల్పూర్ గ్రామాల మీదుగా భూపాలపల్లికి విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. గణపురం మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే గండ్ర భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, గండ్ర సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పోశాల మహేష్, నేరేళ్ల రాజు, గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు..!

**-రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికేసిండ్రు..**

**-ఆహ్లాదంగా ఉన్న చెట్లను నరుకడంలో అంతర్యాం ఏంటో?**

**-హరితహారం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తున్న ప్రజలు**



మల్హర్‌రావు, డిసెంబర్ 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ శివారు నుండి మల్లారం గ్రామం వరకు అదేవిధంగా కొయ్యూర్‌లోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పెద్దపెద్ద చెట్ల వృక్షాలను అడ్డగోలుగా నరికేశారు. ఓవైపునా ప్రభుత్వాలు హరితహారం అంటూ చెట్లను నరుకుతుంటే ఏదో ఓ కారణంతో రోడ్లకు ఇరువైపులా ఏండ్ల తరబడి పెంచుకున్న చెట్లను ఒక్కసారిగా గొడ్డలి వేటుతో నరుకడంతో పలువురు సదరు అధికారు తీరుపై విసుగుతు న్నారు. వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, ప్రయాణీకులు, పాదచారులకు చల్లటి నీడనిచ్చే చెట్లు, వృక్షాలు రోడ్లకు ఇరువైపులా లేకపోవడంతో సేదతీరేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలుపుతున్నారు. అదేవిధంగా మంచి ఆహ్లాదకరాన్ని ఆరోగ్య వరంగా ఉండేందుకు చెట్ల వలన మంచి ఆక్సిజన్ లభిస్తుందనుకుంటే వాటిని ఒక్కసారిగా గొడ్డలి వేటుకు గురయ్యేలా చేయడం పట్ల ప్రకృతి ప్రేమికులు జుగుప్స వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏండ్ల తరబడి రోడ్లకు ఇరువైపులా చల్లటి నీడనిచ్చేలా చెట్లను నాటి తొలగించడం వెనుక మతులబు ఏంటని పలువురు చర్చించుకుంటు న్నారు. చెట్లను తొలగించమన్నది అధికారులా..? లేదా వారి దృష్టికి ఇట్టి విషయం పోలేదా..? మండలంలో నిత్యం పర్యటించే అధికారుల కండ్లకు ఈ సంఘటన కనబడడం లేదా అనేది సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు క్షేత్రసాంథయి విచారణ చేపట్టి బాధ్యులపై వేటు వేసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈవిషయమై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# త్రినేత్ర యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన జర్నలిస్ట్ రౌతు కిషోర్ త్రినేత్ర యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా యూట్యూబ్ ఛానల్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల శ్రేయస్సు కోసం త్రినేత్ర యూట్యూబ్ ఛానల్ పని చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి మీడియా పాత్ర ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, త్రినేత్ర యూట్యూబ్ ఛానల్ టీం సభ్యులు బండి నాగరాజు గౌడ్, రౌతు వినీత్, పసునూటి రవి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ పూజలు



గణపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునుసూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## కొటారం వార్త

### ఎమ్మెల్యే నాయినిని కలిసిన వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రభాతవార్త-బాలసముద్రం:



పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శీను, సహాయ కార్యదర్శిలు సంపేట సుధాకర్, విష్ణు, కార్యవర్గ సభ్యులు దిలీప్, శ్రీకాంత్, ఆంజనేయులు, రాజు, స్వామి పాల్గొన్నారు.

### బ్రాండ్ పేరుతో బ్యాండ్

**- బియ్యం అమ్మకాల్లో మిల్లర్లు, వ్యాపారుల అక్రమాలు**

**- కల్తీ చేసి, ఆపై ధరలు పెంచి ప్రజలకు విక్రయం**

**- పట్టించుకోనం అధికారులు**

**- మోసపోతున్న వినియోగదారులు**



పరకాల- ప్రభాతవార్త:

మార్కెట్‌లో నాణ్యమైన వస్తువు దొరికితే చాలు వినియయోగదారులు ఎగ బడుతారు. బియ్యం విషయంలో ఇది కాస్త ఎక్కువగానే కనిపిస్తుంది. ఒకసారి అన్నం బాగుందని నిర్ధారణకొచ్చిన వారు ఆ బ్రాండ్ తప్ప మరొకటి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపరు. ఇదే అదునుగా భావించిన పరకాల వ్యాపారులు బియ్యం కల్తీ చేస్తున్నారు. జేబులు నింపుకుంటున్నారు. వారు చెప్పిందే రేటు అన్నట్లు సిండికేట్లుగా మారి అమాంతంగా ధరలు పెంచేస్తున్నారు. కొనక చస్తారా అన్నట్లు వినియోగదారుడి నమ్మకంపై దెబ్బ కొడుతున్నారు. నెలకొకసారి ధర పెంచేసి బ్రాండెడ్ బియ్యంలో కోటా బియ్యాన్ని కలిపి నిలువు దోపిడి చేస్తున్నారు. ఇటు మిల్లర్లు, అటు కమీషన్ ఏజెంట్లు, హోల్‌సేల్ వ్యాపారుల, సామాన్య, మధ్య తరగతి ప్రజలను నమిలి మింగేస్తున్నారు. ఇంత జరుగుతున్నా తూనికలు, కొలతల శాఖ, పౌర సరఫరా శాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీస్ యంత్రాంగం చోద్యం చూస్తోంది. మద్యం సిండికేట్లు మాదిరిగా కొందు మిల్లర్లు బియ్యం సిండికేట్లుగా మారి దోపిడికి తెగబడుతున్నారు. ఆ మిల్లు, ఈ మిల్లు తేడా లేకుండా రేషన్ షాపుల నుంచి బియ్యం సేకరించి, వాటిని మళ్లీ పాలిష్ చేసి పంపిస్తున్నారు. పట్టణంలో 50 బియ్యం దుకాణాలున్నాయి. వీరి వద్ద నుంచి చిన్న చిన్న వ్యాపారులు కొనుక్కొని తిరిగి మరలా కొంత లాభం వేసుకొని వినియోగదారులకు అందజేస్తున్నారు. మిల్లర్లు పెద్ద పెద్ద వ్యాపారులు ఒక్కొక్క బియ్యం బస్తాకు రూ. 100 లాభం వేసుకొని వినియోగదారులకు అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ జనవరి నెలల్లో రైతుల వద్ద నుంచి 70 కేజీల వడ్ల బస్తా రూ.1200 నుంచి 1350 వరకు కొనుగోలు చేస్తున్నారు. 70 కేజీల వడ్ల బస్తా నుంచి 50 కేజీల బియ్యం వస్తాయి. దీంతో పాటు ఎనిమిది కేజీలు తవుడు, నాలుగు కేజీల నూక వస్తుంది. వ్యాపారులు ఒక్కొక్క బస్తాను బ్రాండ్‌ను బట్టి రూ. 1250ల నుంచి రూ.1600 వరకు అమ్ముతున్నారు. రైతుదగ్గర నుంచి వినియోగదారుడికి చేరేటప్పటికి దాదాపుగా ఒక్కొక్క బస్తాకు రూ. 600 వ్యత్యాసం కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని రైతులకు, వినియోగదారులకు మేలు జరిగే విధంగా మిల్లర్లపైనా, వ్యాపారస్తులపైనా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలి

ప్రభాతవార్త- సుబేదారి:
కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థలకు డిటెన్షన్ పద్ధతిని ఎత్తివేయాలని కాకతీయ యూనివర్సిటి విద్యార్థి ఎస్ఎఫ్ఐ మనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ సర్వో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఎన్ఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముందు డిగ్రీ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులు ఒక ఇయర్లో మూడు లేదా నాలుగు సబ్జెక్టులు ఫెయిల్ అయినచో డిటెన్షన్ అనే పద్ధతిని కంటిన్యూ చేస్తున్నారన్నారు. కావున ఎంతో మంది పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుంది కాబట్టి ఈ యొక్క డిటెన్సన్ అనే పద్ధతిని ఎత్తివేయాలని అన్ని కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉన్నటువంటి డిగ్రీ కాలేజీల తరుపునుంచి విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు. ఆ విద్యార్థులను విద్యకు దూరమయ్యే విధంగా కాకతీయ యూనివర్సిటీ అధికారులు పన్నాగాలు పడుతున్నారన్నారు. కావున దీనిని వెంటనే పర్యవేక్షించి వీసి ఎగ్జామినేషన్ కంట్రోలర్ స్పందించి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



లేని యెడల డిగ్రీ విద్యార్థుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, సందీప్, నితిన్, సందీప్, ప్రవీణ్, అఖిల్‌రాజ్, సాగర్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :
కేయూలో 2009-14సంవత్సరాల మధ్యకాలంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేయూ విద్యార్థి ఉద్యమకారులకు గుర్తింపుకార్డు ఇవ్వాలని యూనివర్శిటీ క్యాంటీన్ ముందు డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలని కోరుతున్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమాలకు 250గజాల ఇంటిస్థలం ఇంటి నిర్మాణంకోసం పదిలక్షల రూపాయలు, నామినేషన్ పదవులు అవకాశం ఉద్యమకారులకు పెన్షన్ గత ప్రభుత్వంలో లబ్ధిచేకూరిన ఉద్యమకారులకు ముందు అవకాశం ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో కేయూకు జరిగిన అన్యాయాన్ని ఈ ప్రభుత్వం భర్తీచేయాలని ఉద్యమకారుల గుర్తింపులు ఎలాంటి వీక్షత ఉండకుండా ఉద్యమంలో పాల్గొన్న ఫోటో పేపర్ గుర్తింపు ఇలా వాటిద్వారా గుర్తించాలని, కేసులతో సంబంధం లేకుండా అవకాశాలు కల్పించాలని వారు కోరారు. మంగళవారం మధ్యాహ్నం రెండుగంటలకు మీటింగ్ ఉంటుందని, విద్యార్థి ఉద్యమకారులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ దేవోజి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ రమేష్, డాక్టర్‌ప్రవీణ్, డాక్టర్ సత్యజుల రాజునాయక్, మోహన్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినికి సిపిఐ అభినందనలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి హనుమకొండకు విచ్చేసిన నాయిని రాజేందర్‌రెడ్డిని సోమవారం సిపిఐ నాయకులు హనుమకొండలోని సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, బోకే అందజేసి శుభాకాంక్షలు



తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో వేలాది మంది పేదలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదు కమిటీ ఎన్నికల్లో హోరాహోరి

**మసీదు కమిటీ ఎన్నికల్లో హోరాహోరి**
**- మూడు వర్గాల్లో పోటీ**
**- అందులో ఖబరస్తాన్‌లో శివలింగం వర్గం**

పరకాల- ప్రభాతవార్త:
పరకాల వక్ఫ్‌బోర్డు పరిరక్షణ బాధ్యతలు చేపట్టే నాయకులు ఆయా ఆస్తుల పరిరక్షణకు పాటుపడాలి. ఎన్నికల్లో ఆ వక్ఫ్ ఆస్తులను అమ్ముకునే వారు సైతం బరిలో నిలిచారని స్థానిక ముస్లింలు ఆరోపిస్తున్నారు. రెండు దశాబ్దాల అనంతరం జరుగుతున్న ఈ ఎన్నికల పోటీలో అవగాహన లేని నాయకులు దోపిడి చేసిన నాయకులు పోటీ పడుతున్నారని ముస్లిం సోదరులు బహిర్గతంగా చెబుతున్నారు. వీళ్లంతా కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా ఖబరస్థాన్ స్థలాలను అమ్ముకోవడానికి కుట్ర పనుతున్నారని ముస్లింలు ఆరోపిస్తున్నారు. వీళ్లకు మంచి చేసేటోడు అవసరం లేదు. అమ్ముకునే వారు కావాలని అనుకుంటున్నారు. పోటీలో ఉన్న మూడు వర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ జెండాలు కప్పుకోవడం గమనార్హం. ఇప్పటికే ఖబరస్థాన్ స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్న నాయకులు కొమ్ముకాస్తారా అని ఆ ముస్లిం పోటీ వర్గీయులు ప్రశ్నిస్తున్నారు.




## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ ఈబీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు నిబంధనలు లేకుండా ప్రభుత్వమే పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తిచేశారు. సుబేదారిలో ముఖ్యమంత్రికి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ ఈబీసీ విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్తులకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద ప్రతీ సంవత్సరం రెండువేల మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపించే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించకుండా అన్యాయం చేసింది కాబట్టి బీసీ విద్యార్థులకు న్యాయం చేసేవిధంగా పూర్తి ఫీజులు చెల్లించడంతోపాటు పూలే విదేశీ విద్యాజ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :
కేయూ క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యప్రసాద్ ప్రారంభించారు. ఫార్మసీ కళాశాల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి చెత్తను దూరం చేసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో సుమారు 150మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్, డాక్టర్‌సుజాత, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ పరీక్షల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :



కేయూ పరిధిలోని బీటెక్ ఏడవ సెమిస్టర్ పరీక్షలను యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసరావు పరిశీలించారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన వారిలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య వి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక పాల్గొని పరీక్షలను పరిశీలించారు.

# అసత్య ప్రచారాలు మాని.. అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



**నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వంపై, గత ఎమ్మెల్యేగా నేను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మిమ్మల్ని అందరిని ఆత్మీయంగా పలకరించడం కోసమే ఈ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నా కోసం రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో మనం గెలవలేదని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు. ఉన్న పథకాల కంటే, కొత్త పథకాలు, గ్యారంటీలు గొప్పగా ఉంటాయని చేసిన ప్రచారమో లేక దుష్ప్రచారం వల్ల ఈ సారి మనకు అవకాశం రాలేదన్నారు. అయిన మనకు పోరాటాలు, గెలుపులు ఓటమిలు కొత్తేమీ కాదన్నారు. గత 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆశీస్సులతో మీ అందరి దీవెనెలతో ఒక్కసారి గెలిచి అనేక నిధులు తెచ్చా. మీ బిడ్డగా మీలో ఒకడిగా నేను పడ్డ కష్టం ఏంటో, నేను తీసుకువచ్చిన పథకాలు ఎంటో మీ అందరికి తెలుసన్నారు. కేసీఆర్‌ను ఒప్పించి మెప్పించి ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గ రైతుల కొరకు 50 శాతం సబ్సిడీ కింద వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రూ.75 కోట్ల నిధులను రాజకీయాలకతీతంగా తీసుకొచ్చిన నికార్సైన నాయకుడిని నేనన్నారు. నేను తెచ్చినవన్ని దొంగ జీవోలని మీ స్వంత మండలమైన చెన్నారావుపేట, కాంగ్రెస్ పార్టీతో నాపై కేసు పెట్టించావు.. ఇంత దిగజారుడు రాజకీయాలు కొత్త ఎమ్మెల్యేకు తగవన్నారు. ఇలాంటి బుద్ధిలేని నాయకులకు కొత్త ఎమ్మెల్యే, తన వెంట తిప్పుకొని వారం రోజులకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎక్కడైనా దొంగ జీవోలు ఇస్తదా? ఇప్పుడు ప్రభుత్వం మీదే కదా.. నీకు దమ్ముకంటే వ్యవసాయ శాఖ మంత్రితో సమీక్ష పెట్టు, స్థానిక జిల్లా కలెక్టర్‌తో రివిఉ్య పెట్టు.. దొంగ జీవోలైతే మీ కాంగ్రెస్ పార్టీ రైతులకు లబ్ధి ఎలా జరిగింది. సబ్సిడీ ఎలా వచ్చింది. కనీసం ఇంగీత జ్ఞానం ఉండాలి కదా అన్నారు. మరి వాళ్లపై కూడా కేసు పెడతారా? సమీక్షించే అధికారం ఉన్నప్పటికి ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం కొత్త ఎమ్మెల్యేకు తగదున్నారు. లబ్ధి పొందిన విశ్వాసం, కృతజ్ఞత లేకుండా వచ్చిన 700 కోట్ల నిధులను వెనకకు పంపే కుట్ర చేస్తారా అని ప్రశ్నించారు. మరో 20వేల మంది రైతుల నోటి దగ్గర బ్బును కాలరాసి ఈ పథకాన్ని ఆపాలని చేస్తున్నారన్నారు. మీ అసమర్ధతను ఈ విధంగా కనబరుస్తున్నారా? ఇది ఆగితే మాత్రం నర్సంపేట నియోజకవర్గంలో రైతు ఉద్యమాలు మొదలవుతాయి. ఒక ప్రాజెక్టు వెనక్కి పోయిన, ఒక్క రూపాయి ల్యాప్స్ అయినా కాంగ్రెస్ వెంట పడతాం... ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట క్లస్టర్ బాద్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నల్లబెల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రియతమ నాయకులు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యుదు దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మానవ హక్కులపై బాలబాలికలకు అవగాహన సదస్సు




**నర్సంపేట. డిసెంబర్ 11, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో సోమవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పౌరుడు మానవ హక్కులపైన అవగాహన కలిగి ఉండి హక్కుల ఉల్లంఘన జరుగకుండా హక్కుల పరిరక్షణ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. మానవ హక్కులు ప్రధానంగా స్వేచ్ఛా హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, జీవించే హక్కు స్వాతంత్ర్యపు హక్కులను కలిగి ఉంటారని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ సిబ్బంది రవి, వాణి, నిర్మల, స్వరూప, విజయలక్ష్మి, షౌరి, ఫిజికల్ డైరెక్టర్ స్వామి మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

**నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో..**

పట్టణంలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా.పి.సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు హాజయ్యారు. ఈ సందర్భంగా అయిలినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ కల్పించినటువంటి హక్కులను కాపాడడం కొరకు సంస్థ ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. మన సంస్థ దృష్టికి ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిపెల్లి గంగాప్రసాద్, రాష్ట్ర యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు బేతి విశ్వబిందు, భూక్య భద్రునాయక్, ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవికుమార్, మహిళా నాయకురాలు మోడెం మౌనిక రాజేందర్, ఈసి మెబర్లు మద్దెల శ్యామ్, గోపగాని నాగరాజు, గుండు నాగవెంకటవరప్రసాద్, జాటోతు యాకుబ్, మర్రి క్రాంతికుమార్, కర్రి శివాజీ, కాసుల లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## శివాంజనేయస్వామి దేవస్థానంలో పర్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం



**నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోని కాశీవిశ్వేశ్వర రామాంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో మాస శివరాత్రి సందర్భంగా శివాలయంలో పార్వతి పరమేశ్వర కళ్యాణం అవధాని వేములపల్లి నిశాంత్‌శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ సంధ్యా దంపతులు, పబ్బా సుదర్శన్ పుష్పలీల దంపతులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖోఖోలో జాతీయ స్థాయికి ఎంపికైన మల్లంపల్లి విద్యార్థిని



**దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్ పాఠశాల విద్యార్థిని జీ.సాయితేజ ఖోఖోలో జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ అన్నారు. సోమవారం విద్యార్థిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 15, 16, 17 తేదిల్లో మెదక్ జిల్లాలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో బాలికల పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 13, 14, 15, 16, 17వ తేదిల్లో జాతీయ స్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని పీఈటీ వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లు మంచి మార్గాలను చూపిస్తుందన్నారు. విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఎంఎన్‌వో ఎస్.వెంకటేశ్వర్లు, ఖోఖో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంగ రాఘవరెడ్డి, తోట శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు రాధారాణి, కృపాల్, రావుల దేవేందర్, మహేందర్, శ్రీనివాస్, సుధాకర్, రఘునాథం, కిషన్, నాగరాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడిని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యుడు రంజిత్‌రెడ్డి



**నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

నెక్కొండ మండలానికి చెందిన ఎంఎస్యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క**

**మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించి అధికారులు**





**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**

2024 ఫిబ్రవరి లో జరగనున్న మేడారం జాతరను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పంచాతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమక్షా నిర్వహించిన మంత్రివర్యులు ఈ మేరకు ఆదేశించారు. జాతరలో పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, త్రాగునీటి లభ్యత, స్నానాల ఏర్పాట్లు, భక్తుల వసతులు తదితర అంశాల వారీగా సంబంధిత అధికారులతో చర్చించి ఆదేశించారు. గతంలో జాతరకు రెండు నెలల ముందే కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈసారి జాతర సమయంలోనే జరిగేటట్లు ఉండాలని, తద్వార భక్తులకు గిరిజనుల సాంస్కృతిక వైభవం గురించి తెలుస్తుందని, ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానిక మరోసారి ప్రతిపాదనలు పంపి మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేద్దామని తద్వారా రాష్ట్ర బడ్జెట్‌కు కేంద్రం నిధులు తోడై జాతరను మరింత ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. వచ్చే వారం ఏటూరునాగారం లోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్షా నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చునని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ, సమన్వయం చేయగా, శాఖ అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డి, ఐటిడిఏ పీఓ అంకిత్, ఐటీడీఏ ఈఈ హేమలత, చీఫ్ ఇంజీనీర్ శంకర్, ట్రైకార్ జీఎం శంకర్, టిఆర్ఐ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన అదనపు కమీషనర్



ప్రభాతవార్త- బాలసముద్రం

ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసూర్ రషీద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 9, హెల్త్ సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ రెవిన్యూ 6, టౌన్ ప్లానింగ్ 28, హర్టికల్చర్ 1 మొత్తం 50 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈ. కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవరెడ్డి, డిప్యూటి కమీషనర్ రవీందర్, హెచ్‌వో రమేష్, టిపిఆర్‌వో రాజేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బారులో గిరజనుల వినతుల వెల్లువ

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతులను పరిష్కరించాలంటూ ఏపీవో వసంతరావుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏటూర్‌నాగారం మండలం, ముళ్లకట్ట గ్రామానికి చెందిన తల్లాడి విజయ ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వాజేడు మండలం, జంగాలపల్లి గ్రామానికి చెందిన ఎట్టి శిరీష ఏఎన్ఎం పూర్తి చేశానని, తనకు ఏఎన్ఎం పోస్టు ఇప్పించాలని, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలం పోలారం గ్రామానికి చెందిన వజ్జ రవీంధర్ మడగూడెం ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న వర్కర్స్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు.



అలాగే ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన రేగ బాబు ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించాలని, మంగపేట మండలం వాడగూడెం గ్రామానికి చెందిన వాసం మల్లయ్య మరియు గ్రామస్థులు పెసా గ్రామ సభ నిర్వహించాలని కోరుతూ గిరిజనులు పలు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీవో రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ క్రాంతి కుమార్, ఎస్ఓ రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**

ములుగు పట్టణ కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన ఐత రాజయ్య గత పది రోజుల క్రితం అనారోగ్యం కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట సుధీర్ యాదవ్ మానవతా దృక్పథంతో స ్పందించి ప్రజా సేవే పరమావదిగా భావించి ప్రజా సేవకై ఏర్పాటు చేసిన గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడు రాజయ్య కుటుంబానికి బియ్యం, వంట నూనె, పప్పు దినుసులు తదితర వంట సామాగ్రి అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కందికొండ కుమార్, చింత రాజు, రంజిత్, అంజి, సంపత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ఇసుక దొంగలపై కొరడా !

**-జంపన్నవాగులో ఇసుక తవ్వితే వాహనాలు సీజ్**

**-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన స్థానికులు**

**-ఇసుక తవ్వకుండా తహసిల్దార్ కఠిన చర్యలు**

**-వాహనాలు వెళ్లకుండా జంపన్నవాగులో అడ్డుకట్ట**

**మేడారం, ప్రభాతవార్త :**

మేడారం సమీపంలోని జంపన్నవాగులో ఇసుక నిల్వలపై కొందరు దుండగులు కన్నేశారు. చీకటి పడగానే ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయం తహసిల్దార్‌లకు తెలవడంతో ఇసుక దొంగలపై గట్టి నిఘా వేశారు. పట్టుబడితే మాత్రం శిక్ష తప్పదని, అంతేకాకుండా వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా స్థానిక అగంతకులపై కొందరు గ్రామస్తులు గ్రీవెన్స్ డేలో ఇసుక తవ్వకాలపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో తహసిల్దార్ రంగంలోకి దిగి ఇసుక తవ్వకాలపై దృష్టి పెట్టారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సునీల్‌కుమార్‌ను సంపన్నవాగు వద్దకు పంపించారు. మిషన్ సహాయంతో మట్టిని తవ్వించారు. ఇసుక ట్రాక్టర్‌లు జంపన్నవాగులోకి దిగకుండా వీలు కాకుండా ఉంటుందని తహసిల్దార్ తెలిపారు. అయినప్పటికి వాహనాలు వెళ్లినట్లు అయితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. మహాజాతర సమీపిస్తున్నందున స్థానిక గ్రామాల ప్రజలు ఎవ్వరూ కానీ ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను తరలించినట్లు అయితే ట్రాక్టర్‌లు పట్టుకోవడం, సంబంధిత యజమానులపై కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందని అన్నారు.



# వైభవంగా తులసీ కళ్యాణం



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11,ప్రపభాతవార్త :**

స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో సోమవారం సాయంత్రం వైభవంగా తులసీ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వరరావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి దాత్రి నారాయణుడికి, తులసీ మాతకు వివాహాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వరరావు శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో మహా విష్ణు స్వరూపమైన ఉసిరిక వృక్షానికి, తులసీ మాతకు కళ్యాణ మహోత్సవం నిర్వహిచడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, అలువాల శ్రీనివాస్, ఇర్సవడ్ల భిక్షపతి, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా గోమాతలకు పూజలు..

## నందీశ్వరునికి రుద్రాభిషేకం

## దీప దానాలు చేసిన మహిళలు

## భారీగా తరలివచ్చిన భక్తజనం

**గణపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ప్రాంగణంలో గోమాతలకు చివరి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ ప్రారంభించగా అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నందీశ్వరునికి, స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి, ఉసిరి, మారేడు, నాగదేవుని, పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.





# జేబీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

**ప్రభాతవార్త-బాలసముద్రం:**

హైదరాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్(జేబీఎస్)ను సోమవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్,ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు తీరుపై ఆయన క్షేత్ర పరిశీలన చేశారు.జేబీఎస్-ప్రజ్ఞాపూర్, జేబీఎస్-జనగామకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో, బాన్సువాడకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులో ఉన్న మహిళా ప్రయాణికులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం అమలవుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం జేబీఎస్-వెంకట్ రెడ్డి నగర్ సిటీ బస్సులో మెట్టుగూడ వరకు ప్రయాణించారు.అందులో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్‌ను అందజేశారు.అనంతరం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్,ఐపీఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన వస్తోందన్నారు.మహిళల ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని మహిళలు,బాలికలు,విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ గొప్ప కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ భాగస్వామిగా చేసినందుకు ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(గ్రేటర్ హైదరాబాద్ జోన్) వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు అమలు చేయాలి



క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి సోమవారం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు, ఉన్నతి లక్ష్యం కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల తరగతి గది బోధనాభ్యసన ప్రక్రియను నిశితంగా పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. తొలిమెట్టు లో పాఠ్యపుస్తకాలు, పాఠ్య ప్రణాళికలు, వర్క్ బుక్స్ మధ్య అనుసంధానం ఉండాలని, ప్రతి పాఠ్యాంశంను కొన్ని బోధన పీరియడ్‌లుగా విభజించి ఐదు రోజుల బోధన తరువాత ఆరవ రోజు మూల్యాంకనం చేయాలని, ప్రతి నెల పరీక్ష నిర్వహించి ఫలితాలను తెలంగాణ స్కూల్ ఎడ్యూకేషన్ ఆప్‌లో నమోదు చేయాలని, విద్యార్థులు రాసిన వర్క్ బుక్స్‌ను చెక్ చేయాలని, ప్రతి రోజు ప్రతి తరగతికి ఒక గ్రంథాలయ పీరియడ్ నిర్వహించాలని, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని, బోధనాభ్యసన ప్రక్రియలో టిఎల్ఎం ఉపకరణాలను వాడాలని తెలిపారు. ఉపాధ్యాయుల స్వీయ మూల్యాంకనం చేసుకొని వృత్తి పరమైన పరిణతిని సాధించాలని, విద్యార్థుల స్వీయ అభ్యసనం, స్వీయ ప్రగతిని కలిగించే ఇంటింటి చదువుల పంట కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఉన్నతి లో 6 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు విధిగా దైనందన నిర్వహించాలని, బేస్ లైన్ పరీక్ష ఫలితాలను అదే విధంగా ప్రతి నెల నిర్వహించిన పరీక్షల ఫలితాలను నమోదు చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధిగా సెల్ ఫ అసిస్‌మెంట్ చేసుకోవాలని, ప్రతి యూనిట్‌ను కొన్ని బోధన పీరియడ్‌లుగా, సాధన పీరియడ్‌లుగా విభజించుకోవాలని సూచించారు. తరగతి గది పాఠ్యాంశ నిర్దేశించిన సోపానాల ప్రకారం జరుగాలని, ప్రధానోపాధ్యాయులు విధిగా ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడి బోధనను పరిశీలన చేయాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రతి నెల 27 వ తేదీన ఉన్నతి కార్యక్రమం మీద సమీక్షా సమావేశం నిర్వహించాలని, గ్రంథాలయ పీరియడ్‌లు నిర్వహించాలని పేర్కొన్నారు. లక్ష్య లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ జరుగాలని, డిసెంబర్ 31 వరకు సిలబస్ పూర్తి చేయాలని, జనవరి 1 నుండి ఉదయం సాయంత్రం రెండు పూటల ప్రత్యేక తరగతుల నిర్వహణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ సురేష్, సూత్రాల రవి, రాందేవ్, పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 11,ప్రపభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రిగా ఎన్నికైన సీతక్కను హైదరాబాదులో ఏటూర్‌నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు ఈసం నర్సయ్యలు మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఆదివాసీ ములుగు జిల్లాను సీతక్క అ భివృద్ధి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డెంగిరి మధుబాబు, మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్, ఇర్సవడ్ల కిరణ్‌తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన వినతులను పరిష్కారం చేపడతాం

## కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-సుబేదారి:**



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశాపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బియ్యం పంపిణి




**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్తః**

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు, రైస్ లవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్ చేతుల మీదుగా సోమవారం 100 విద్యార్థులకు 20 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం అందజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కుమార స్వామి,సర్పంచ్ నరహరి పద్మావెంకట రెడ్డి,ఏఎస్ఐ వెంకట రత్నం,స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు పుల్లూరి ఫిలిప్ రాజ్,ఉపాధ్యాయులు గ్లోరి, జి.రాజయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన అదనపు కమీషనర్

**ప్రభాతవార్త- బాలసముద్రం**

ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనీసూర్ రషీద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 9, హెల్త్ సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ రెవిన్యూ 6, టౌన్ ప్లానింగ్ 28, హార్టికల్చర్ 1 మొత్తం 50 వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ.కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవరెడ్డి, డిప్యూటి కమీషనర్ రవీందర్, హెచ్‌వో రమేష్, టిపిఆర్‌వో రాజేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేటను అభివృద్ధి 'మాడల్‌గా' చేస్తా

### నా గెలుపు కార్యకర్తలకే అంకితం

### అక్రమదారులకు అధికారులు సహకరిస్తే చర్యలు తప్పవు

### వారానికి రెండుసార్లు ప్రజాదర్బార్ నిర్వహణ

### ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తా

### యువతకు మినీ స్టేడియం నిర్మిస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

### మల్లన స్వామికి ప్రత్యేక పూజలు

**ఐనవోలు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

వర్ధన్నపేటను మాడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో ఎమ్మెల్యేను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిచి మెట్ట మొదటిసారిగా స్వామివారి దర్శనానికి వస్తున్న సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడారు. కార్యకర్తలు తమ భుజస్కందాలపై వేసుకుని మజిల్, మనీ పవర్ ఉన్న బలవంతుడిపైన ప్రజల ఆశీర్వాదంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో అక్రమలు, భూకబ్జాలతో పాటు పలు సమస్యలను న్యాయ పరంగా ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా పరిష్కారానికి వారానికి రెండుసార్లు ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. అక్రమలకు అడ్డుకట్ట వేసే దిశగా అధికారులతో సమీక్ష నిర్వహించి చెప్తామని అయినప్పటికీఅక్రమదారులకు సహకరిస్తే చట్టపరంగా అధికారులపై చర్యలు తీసుకుంటాం తప్ప వారిని వేధింపులకు గురి చేయమన్నారు. క్రీడల పట్ల యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ స్థలంలో మినీస్టేడియం నిర్మించుటకు ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే హన్మకొండలో ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఐనవోలులో ప్రస్తుతం ప్రైవేట్ భవనంలో ఏర్పాటుతో పాటు పోలీస్ స్టేషన్ కార్యాలయానికి సంబందిత డిజితో మాట్లాడి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో నిధులు ఉంటే తప్పకుండా పీఎస్ నిర్మిస్తామన్నారు. ముందుగా మహలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆలయం నుండి డీజే నడుమ మహిళలకోలాటాలతో ర్యాలీగా వర్ధన్నపేటకు బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, బొంపెల్లి దేవేందర్‌రావు, సీనియర్ న్యాయవాది శేఖర్, కొండూరి వెంకట్‌రెడ్డి, మాలమహానాడు రాష్ట్ర నాయకులు మన్నె బాబు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా నాయకులు రాకేష్‌రెడ్డి, చందర్‌రెడ్డి, మహ్మద్ రఫీ, రాయపురం సాంబయ్య, మార్నేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ బొల్లపెల్లి మధుగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు, మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, పోలేపెల్లి బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, మండల మైనార్టీ అధ్యక్షులు రహీంపాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాస్కర్, పైండ్ల సంపత్, అరూరి అశోక్, గుండపు వెంకన్న, రావుల రవికుమార్, బర్ల రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్



**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులల వివరాలు విభాగాల వారీగా.. ఇంజనీరింగ్ 09, హెల్త్‌అండ్ శానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 06, టౌన్ ప్లానింగ్ 28, హార్టీ కల్చర్ 01, మొత్తం 50గా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన పులుసు సమ్మయ్య అనే వ్యక్తి సోమవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు దంపతులు సమ్మయ్య మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతుల వీరాభిమాని అయిన కొడెం శివకృష్ణ మరణించిన పులుసు సమ్మయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శివకృష్ణ సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొడెం శివకృష్ణతో పాటు కత్తెరశాల శ్రీధర్, మెంగని నరేష్, మిట్ట నిశాంత్, శరత్ వైట్ల తదితరులు ఉన్నారు.

# వరంగల్ వార్త

# చిన్న పిల్లల ఆరోగ్యధ్యేయంగా అంగన్‌వాడి టీచర్లు పౌష్టికహారం ఇవ్వాలి

### ఎంపీపీ కందకట్ల కళావతి



**సంగెం, ప్రభాతవార్త:**

చిన్న పిల్లల ఆరోగ్యధ్యేయంగా అంగన్‌వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికమైన ఆహారాన్ని అందివ్వాలని సంగెం మండలం ఎంపీపీ కందకట్ల కళావతి తెలిపారు. సంగెం మండల సమీపంలోని కుంటపల్లి గ్రామంలో సోమవారం రోజున ఎంపీపీ కళావతి ఆకస్మికంగా అంగన్‌వాడి సెంటర్‌ను తనిఖీని చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు ఇస్తున్న బాలమృతం, గుడ్లు మరియు ఇతర పౌష్టికహారం గురించి అంగన్‌వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. సెంటర్‌లో పిల్లల కోసం వండిన వంటలను రుచి చూసి పరిశీలించిన అనంతరం వారికి పలు సూచనలు చేస్తూ ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టికహారాన్ని సమర్ధవంతంగా పిల్లలకు అందించి వారి ఆరోగ్యాన్ని చూసుకోవాల్సిన బాధ్యత టీచర్లపై ఉన్నదని పిల్లలకు రుచికరమైన వంట చేసి తినిపివ్వాలని మండల పరిధిలోని ఆయా ఆయా గ్రామాల అంగన్‌వాడి సెంటర్ల టీచర్లకు ఈ సందర్భంగా సూచించారు. వంట గదుల పరిసరాల పరిశుభ్రతను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కవాటి వెంకటయ్య, ఉపసర్పంచ్ జక్క దుడయ్య, పంచాయతీ సెక్రటరీ ఎండి వాదిద్, వార్డు మెంబర్లు సిఎచ్ సాంబరాజు, ఎం. భాగ్యలక్ష్మీ, బి. ప్రియంక, పి. గోవర్ధన్ తదితర గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన ఈవో అద్దంకి



**ఐనవోలు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆమెను కలిసి స్వామివారి చిత్రపటాన్ని అందించి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో అర్చకులు పాతర్లపాటి నరేష్‌శర్మ, తాటికొండ వినయ్‌శర్మ, సిబ్బంది శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# రైతులకు పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు

**నడికూడ, ప్రభాతవార్త:**

రైతులకు వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒకటి రెండు ఎకరా ఉన్న సామాన్య రైతులు వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులు భరించలేకపోతున్నారు. దుక్కి దున్నినప్పటి నుంచి మొదలు పంట చేతికచ్చి అమ్మే వరకు అయ్యే ఖర్చులతో పోల్చుకుని చూస్తే రైతులకు మిగిలేది ఏమి కనపడం లేదని రైతులు వాపోతున్నారు. పంటలు దిగుబడులు రాక, పండిన పంటకు సరైన రేటు లేక పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితులు కనపడుతున్నాయి. పంట పెట్టుబడులతో పాటు అదనపు ఖర్చులతో రైతులు బెంబేలెత్తుతున్నారు. పెరిగిన డిజిల్ ధరల కారణంగా వ్యవసాయ యంత్రాల యజమానులు కూడా రేట్లు పెంచడంతో ఆ రేట్లు కూడా రైతులపై భారమవుతున్నాయి. అంతే కాకుండా వ్యవసాయ కూలీల కొరత వలన తప్పనిసరి పరిస్థితుల్లో అదనంగా వ్యవసాయ కూలీలకు చెల్లించి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఇదీ కాక ప్రతీ సంవత్సరం అకాల వర్షాల కారణంగా రైతులు ఎక్కువ నష్టపోవాల్సి వస్తుంది. ఈ సంవత్సరంలో ఇటీవల పడిన తుఫాను ప్రభావంతో మిర్చి తోటలకు, పత్తి పంటలకు వైరస్, తెగులు వ్యాది సోకి మళ్ళీ అదనంగా మందులు, ఎరువులు పిచికారి చేయాల్సి వస్తుంది. కలుపు ఖర్చులు కూడా పెరిగింది. పత్తి, మక్క. పసుపు పంటలకు కూడా ఖర్చులు కలుపు ఖర్చులు పెరుగుతున్నాయి. పరకాల, నడికూడ ప్రాంతాలలో ఎక్కువగా పత్తి, వరి, మిర్చి మక్క పంటలు ఎక్కువగా పండిస్తారు. ప్రస్తుతం చేతికచ్చిన పంటలలో వరి, పత్తి పంటలు. ఇటీవల పడిన తుఫాన్ వర్షాలకు వరి పొలాల్లో వరి మల్లు తడిసి ఫోర్ వీలర్ హార్వెస్టర్లు నడవక చైన్ మిషన్‌లతో ఒక గంటకు 3000 నుండి 3500 రూపాయల వరకు వ్యశ్చించి పనులు చేస్తున్నారు. పత్తి పంటలు కూడా ఏరే సమయం కనుక లేబర్ కొరత రైతులకు ఇబ్బంది కరంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు అదనంగా చెల్లించి పనులు చేయించు కుంటున్నారు. ఒక కూలీకి 300 రూపాయలు వారికి వాహనాలు ఖర్చుతో ఒకరికి 330 రూపాయలు పడుతుందని రైతులు చెబుతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం రైతులకు ఖర్చులు ఎక్కువగానే అవుతూన్నయని అంటున్నారు. కాని ఈ ఖర్చులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర పెరగకపోవడం సామాన్య రైతులకు పెట్టిన పెట్టుబడులతో పోల్చితే ఏమి మిగిలడం లేదని రైతులు వాపోతున్నారు.

**ప్రభుత్వం మద్దతు ధర పెంచాలి,**

**వరికెల కిషన్‌రావు, నర్సక్కపల్లి నడికూడ**

**మండలం, రైతు నాయకుడు.**

ప్రతీ సంవత్సరం రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఖర్చులు సామాన్య రైతులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రతీ సంవత్సరం వ్యవసాయంలో లేబర్ చార్జీలు, యంత్రాల చార్జీలు, పురుగు మందుల రేట్లు పెరుగుతూ వస్తున్నాయి. పెరుగుతున్న ఖర్చులకనుగుణంగా పంటలకు మద్దతు ధర కూడా ప్రభుత్వం కల్పించాలి. అదే విదంగా అకాల వర్షాలు పడినపుడు వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు ఇవ్వాలి.

# శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

మండలంలోని చిల్పూర్ గుట్టపై వెలసినటువంటి రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొట్టమొదటిసారిగా చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి చేరుకోగానే చిల్పూర్ గట్టు దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కడియం శ్రీహరి ప్రత్యేకపూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందించి పట్టువస్త్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గమే తనకు దేవాలయం అని, ప్రజలే తనకు దేవుళ్ల అని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారికి ఎలాంటి ఆపద వచ్చిన వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పదికోట్లతోపాటు



ఇంకా నలభైకోట్లతో దేవస్థాన అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో చిల్పూర్ గుట్ట దేవస్థానాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానన్నారు. స్వామివారి ఆశిస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. దేవస్థానాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్న దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావును కడియం శ్రీహరి అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బొమ్మశెట్టిసరిత, వైస్ ఎంపీపీ భూక్యసరిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, చిల్పూర్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, పోలపెల్లి రంజిత్‌రెడ్డి, తాళ్లపెల్లి సమ్మయ్య, జనగాం యాదగిరి, పొన్నం రంజిత్‌కుమార్, రంగురమేష్, రాజన్‌బాబు పాల్గొన్నారు.




జనగామ వార్త


## ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

*రఘునాథపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



కార్తీకమాసం చివరి సోమవారం రోజున మండలకేంద్రంలోని శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవాలయ నిర్మాణం అరవైసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజారులైన ఈదులవాడ వినయ్‌శర్మ, నందిగామ పుల్లయ్యశర్మ ల వేదమంత్రోచ్చారణల నడుమ ఉదయం గణపతిపూజ, రుద్రహోమం, శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో పోకల శివకుమార్‌లావణ్య, వీరమల్ల రాజేశ్వర్ రాజేశ్వరి దంపతులు పూజా కార్యక్రమంలో కూర్చొని అంత్యంత వైభవోపేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వైశ్యసంఘం పెద్దలు కూరెల్లి పెద్ద ఉపేందర్, శ్యాంశెట్టి శంకరయ్య, పోకల కృష్ణ, బచ్చు చిరంజీవులు, కూరెల్లి చిన్న ఉపేందర్, కూరెల్లి గౌరీశంకర్, బెల్దె నాగరాజు, కూరెల్లి వినయ్‌కుమర్, దుగ్గిళ్ల రాజేందర్, నామాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శ్రీసోమేశ్వర ఆలయం

*పాలకుర్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజుకావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది. అనంతరం శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామివారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గకేంద్రంలో ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు

*పాలకుర్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో కలవని జనగామ డీసీఎస్‌హెచ్ డాక్టర్ సుగుణాకర్‌రాజు తెలి పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారభద్రత కార్డు గల వారు అందరూ ఆరోగ్యశ్రీ సేవలు వినియోగించుకోగలరని, ఆరోగ్యశ్రీ సేవల కొరకు ఆధార్‌కార్డును తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

## నేడు లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో మధుమేహ పరీక్ష

*జనగామ టౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :*

ప్రముఖ సంఘ సేవకుడు, లయన్స్ పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు తెలిపారు. పెద్ద వసంత మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి పెద్ది నవీన్‌గౌడ్ సౌజన్యంతో మంగళవారం ఉదయం 7గంటలకు బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస నర్సింగ్‌హోం ఆవరణలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నారని, 8.45గంటలు చంపక్‌హిల్స్ మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి వద్ద అన్నప్రసాద వితరణ, వనపర్తి స్టేజీ వద్ద గల లయన్స్ బస్‌షెల్టర్ శుద్ధీకరణ కార్యక్రమం ఉంటుందని, అలాగే 10.30గంటలకు వికాస్ ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందగలరని రీజియన్ చైర్మన్ కె.రాజశేఖర్‌రెడ్డి కోరారు.

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల

*రఘునాథపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో శస్త్రచికిత్స నిర్వహించి గత మూడురోజులుగా ఆస్పత్రిలో వైద్యుల సంరక్షణలో ఆయన కోలుకుంటుండగా సోమవారం బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ యశోద ఆస్పత్రికి చేరుకుని కేసీఆర్‌ను పరామర్శించారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే...

*టేకుమట్ల, డిసెంబర్ 11, ప్రభాతవార్త*

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జేలుకు వెళ్లడం తప్పదని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో రామకృష్ణాపూర్ (టి) గ్రామ పంచాయితీ పరిధిలో సోమవారం వాహనదారులను బ్రీత్ ఎన్న లేజర్‌తో పరీక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేశారు. కాగితాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి, బండి కాగితాలు సరిగా ఉండే విధంగా ఉండాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై గట్ల సుధాకర్ వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఇతిహాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

*బచ్చన్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :*



జనగామలో ఈనాడు దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు తల్లి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. బచ్చన్నపేటకు చెందిన శేషత్వం ఆనంద్ జనగామలో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. ఈనేపథ్యంలో ఆయన తల్లి అనసూర్య మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనసూర్య భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్కనాగరాజు, గద్దల నర్సింగరావు, జల్లిసిద్దయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, పీఏసీఎస్‌చైర్మన్ పూర్ణచందర్, నిమ్మతి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లగోని పుష్పబాలకిషన్ తదితరులు సందర్శించి పరామర్శించారు.

## మృతుల కుటుంబాలను విమర్శించిన ఎమ్మార్పీఎస్ టి.ఎస్ నాయకులు..

*టేకుమట్ల డిసెంబర్ 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మృతుల కుటుంబాలను పరామరి ్శంచిన ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు సోమవారం మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల సమ్మయ్య వీరేశం వాళ్ళ అమ్మ రేణిగుంట్ల రాజమ్మ మరణించారు. టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైస ఎల్లమ్మ మరణించగా వీరి ఇరు కుటుంబాలను పరామర్శిస్తూ వారికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించి, మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ టిఎస్ ఎల్ల వేళలా అండగా ఉంటావని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాస్త్రుల తిరుపతి మాదిగ, జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల రాము మాదిగ, రేణిగుంట్ల సంతోష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘన సత్కారం...గండ్ర సత్తన్నకు

*మొగుళ్ళపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*

మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే గా గెలిచాక తొలిసారి నియోజక వర్గానికి వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారిగా తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సంక్షేమ సర్కార్ లో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటారని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటిలలో ఇప్పటికే రెండు హమిలను నేరవెర్చండం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకలు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు,మహ్మద్ రఫీ.నడిగోటి రాము,క్యాతరాజ్ రమేష్,మల్సాని రాజేశ్వర్ రావు,ఏలేటి శివ రెడ్డి,పడిదల ప్రకాశ్ రావు,దేశిని జయశంకర్ ,కొత్తురి రవిందర్ రెడ్డి,పోలంపల్లి శంకర్,దేవునూరి నరేష్,ఏలేటి నరసింహ రెడ్డి,పాల్గొన్నారు.

# కూనంనేనికి అడుగడుగునా జన నీరాజనం

**- దేగలమడుగు టూ పాండురంగాపురం భారీ ర్యాలీ**

**- కొత్తగూడెం నియోజకవర్గంలో ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ**

**- చట్టసభలో జనం గొంతుకనవుతా : కూనంనేని**



**కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**

చట్టసభల్లో జనం గొంతుకనవుతానని, ప్రజలు ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యతను విస్మరించబోనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సోమవారం సీపీఐ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని దేగలమడుగు గ్రామం నుంచి భారీ జన సందోహం నడుమ కూనంనేని విజయోత్సవ ర్యాలీ సాగింది. సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాత పాల్వంచ మీదుగా పెద్దమ్మ గుడి జగన్నాథపురం వరకు సాగింది. గ్రామ గ్రామాన జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన మాటాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. మిత్రపక్షాల పార్టీల నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి తన గెలుపులో భాగమయ్యారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రాంతానికి తను ఎనలేని కృషిని అందిస్తానని చెప్పారు. పాల్వంచ కొత్తగూడెం రెండు ప్రాంతాలు మున్సిపాలిటీ చెలామణి అవుతునానయని, ఈ రెండింటిని కలిపి కార్పోరేషన్ ఏర్పాటు కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కార్పోరేషన్ అయ్యే విధంగా చేస్తానన్నారు. అంతేకాకుండా కొత్తగూడెం పరిసర ప్రాంతాలైన నరసింహాసాగరం, దేగల మడుగు, మంగపేట, నిమ్మలగూడెం, సూజాతనగర్ లాంటి ఏజెన్సీ లేని ప్రాంతాల్లో కొన్ని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. గత 45 ఏళ్ల నుంచి ఈ ప్రాంతం ప్రజలు నాపై చూపుతున్న ప్రేమ ఎనలేనిదని అన్నారు. ప్రతీ పేదవాడి అవసరాలను వారి స్థితిగతులను అనుక్షణం తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అభిమానులు, కుల సంఘాల నాయకులు, వ్యాపార వర్గాలు, రాజకీయ నాయకులు కూనంనేనికి నీరాజనాలు పట్టాలరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, అయోధ్య, డాక్టర్ శంకర్ నాయక్, సాగా సీతారాములు, తోట దేవీప్రసన్న, ఆంతోటి పాల్, సీపీఎం నుంచి కాసాని ఐలయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గారాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్‌రావు, సాయిబాబు, జమలయ్య, వీరస్వామి, మల్లికార్జున్‌రావు,





రత్నకుమారి, ధనలక్ష్మీ, లక్ష్మీపతి, రాహుల్, భూక్యా శ్రీను, మునిగడప వెంకన్న, గోవింద పాల్గొన్నారు.



## గణేష్ టెంపుల్‌లో ఎస్పీ దంపతుల పూజలు

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో సోమ వారం నాల్గవ సోమవారం మాసశివరాత్రి సందర్భంగా మహనాస్య పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, అన్నాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక పూజలు, ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి 7 గంటలకు గంగాస్వర్ణదుర్గా సమేత శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి కల్యాణం, అనంతరం 8 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థులు పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**



పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు అందరూ పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మానవ అక్రమ రవాణా నిషేదిత అధికారి, షీ టీం ఎస్సైలు సూచించారు. స్థానిక పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సో చట్టం, ఇతరుల నుంచి మంచి, చెడు స్పర్శలు, కిడ్నాప్, అక్రమ దత్తతలు, పిల్లలతో యాచక వృత్తిలో దించడం, మానవ అక్రమ రవాణా, చైల్డ్ లైన్ 1098 సైబర్ క్రైం 1930 తదితర వాటి గురించి వివరించారు.



## ఆస్పిరేషన్ ఇండికేటర్స్‌కు అనుకూలంగా లక్ష్యం సాధించాలి: కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**

విద్యా, వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో ఆస్పిరేషన్ ఇండికేటర్స్‌కు అనుకూలంగా లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఈవోకు సూచించారు. మిగిలిన జిల్లా అధికారులందరూ తమ శాఖల్లో ఉన్న పనులన్నీ నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎం హెచ్‌వో డాక్టర్ శిరీష, సీపీవో శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ కాశయ్య, మార్కెటింగ్ డీఎం కలీం, పంచాయతీ అధికారి రమాకాంత్ రావు, డీఈవో వెంకటేశ్వర చారీలు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కు వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి



**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:**

ప్రజాదర్బార్‌లో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తులను తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని అన్నారు. ధరఖాస్తులను ఎండార్స్ చేశారు. పాల్వంచలోని 3వ వార్డు గాంధీనగర్‌కు చెందిన వ్యక్తులు మరుగుకాలువ నిర్మాణం కోసం గుంతలు చేశారని, దాదాపు మూడు నెలలు అవుతున్నా పూర్తి చేయని కారణంగా కాలువ దాటడం ఇబ్బందిగా ఉందని, కొన్నిసార్లు అందులో పడిన



దాఖలాలు కూడా లేకపోలేదని, వెంటనే నిర్మాణం చేయాలని కోరారు. దీంతోపాటు సింగరేణి మండలానికి చెందిన ప్రజలు, కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన వారు తమ ధరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద చిన్నారులకు దుస్తులు పంపిణీ

**బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చేయూత**

**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**



ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్‌లో ఉన్న బాలు చారిట్రబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ బాలు ఆధ్వర్యంలో నిరుపేద చిన్నారులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రిటౌన్ ఎస్సై వి భవాని ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు దుస్తులు అందజేశారు. అనంతరం ఎస్సై భవాని మాట్లాడుతూ... ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇటువంటి సామాజిక కార్యక్రమాలు మరెన్నో నర్విహించి అండగా ఉండాలని అభిలాషించారు. దుస్తుల పంపిణీకి చేయూత అందించిన ట్రస్ట్ చైర్మన్ బాలుతో పాటుగా సభ్యురాలు ప్రవళికను ఎస్సై భవాని అభినందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎస్సైని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మమ్మ, ఆలేఖ్య, కాశమ్మ, సింధు, సిహెచ్ శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటా

**విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న**

**ఎంఎల్ఎ జీఎస్సార్**

**రోడ్డు పొడువునా స్వాగత సంబరాలు**

**జీఎస్సార్‌కు అఖండ స్వాగతం, సన్మానం**

భూపాలపల్లి/భూపాలపల్లిరూరల్, డిసెంబర్11, (ప్రభాతవార్త

ఎంతో నమ్మకంతో నియోజక వర్గ ఎంఎల్ఎగా గెలిపించినందుకు భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటానని గండ్ర సత్యనారాయణరావు వెల్లడించారు. భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన అనంతరం తొలి సారిగా తన స్వగ్రామం గణపురం మండలం బుద్దారం గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బుద్దారం గ్రామం నుండి గణపురం, బుధ్రకాయల గూడెం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, మోరంచపల్లి, చెల్పూర్, మంజూర్‌నగర్, భూపాలపల్లి పట్టణం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు అఖండ స్వాగతం పలికారు. పూలబోకేలను అందిస్తూ శాలువాలతో సన్మానం చేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని భారత్ ఫంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సన్మానం చేశారు.



అనంతరం ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో గెలిపించి శాసనసభకు పంపించిన నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అదే విధంగా నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి బుధవారం క్యాంపు కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం కోసం పని చేస్తామని ప్రకటించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు తదితరుల సహకారంతో నియోజక వర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్టీ నిధులు నియోజక వర్గంకు పూర్తి స్థాయిలో అందేలా చూడటంతో పాటు నియోజక వర్గంలోని ప్రతి మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను గుర్తించి పరిష్కరించుటకు కృషి చేస్తామని వెల్లడించారు. నియోజక వర్గ అభివృద్ధికి పట్టువదలని విక్రమార్కుడిగా పనిచేస్తానని, తప్పులు చేసే ఏ ఒక్క వ్యక్తిని క్షమించనని పేర్కొన్నారు. గణపురం చెరువును టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసినందున వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, గాదర్ల అశోక్, ఎన్ఎస్ఆర్ సంపత్‌రావు, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, పట్టణ, రూరల్, మండల అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సుంకరి రాంచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్, కాంగ్రేస్ నాయకులు గండ్ర సత్యనారాయణరెడ్డి, నూరిశెట్టి తిరుమల్‌రావు, పట్టణ నాయకులు అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, బుర్ర కొంరయ్య, పిప్పాల రాజేందర్, దాట్ల శ్రీనివాస్, కుర్మిళ్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, క్యాతరాజు సాంబమూర్తి, ఐఎన్‌టియుసి నాయకులు వసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ నుండి వలసల పర్వం

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవటంతో అనుబంద కార్మిక సంఘాల నుండి వలసల పర్వం కొనసాగుతున్నది. సింగరేణిలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నుండి ఇతర కార్మిక సంఘాలకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వలసలు పోతున్నారు. ఇప్పటి వరకు అధికారంలో కొనసాగిన క్రమంలో టీబీజీకేఎస్ 11 డివిజన్ల పరిధిలో తన కార్యకలాపాలను కొనసాగించగా అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి పాలవటంతో రానున్న రోజులలో భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారుతుందని ముందే గుర్తించిన కొంత మంది నాయకులు,కార్యకర్తలు ఇతర సంఘాల వైపు మొగ్గు చూపటంతో పాటు అసంతృప్తితో ఉన్నారు. ఈక్రమంలో భూపాలపల్లి ఏరియాలో సీనియర్ టీబీజీకేఎస్ నాయకులు ఇటీవల ఐఎన్‌టియుసిలో చేరటం జరిగింది. భూపాలపల్లి ఏరియాలోని బ్రాంచీ, పిట్ కమిటికి చెందిన నాయకుల వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఇతర యూనియన్‌లకు వలస పోయే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి.

## రాజాసింగ్ వాఖ్యల పట్ల ఖండన

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త

అక్బరుద్దీన్ ఓవైసీ ప్రోటెం స్పీకర్‌గా ఎన్నుకోవటాన్ని వ్యతిరేకిస్తూ, అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణం చేయమని రాజాసింగ్ మాట్లాడటం పట్ల తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కో ఆర్డినేటర్ కర్నాటకపు సమ్మయ్య తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ప్రకటన చేయటం ద్వారా భారతదేశ సార్వభౌమాత్వంను శంకించటమే అవుతుందని, ప్రజాస్వామిక హక్కులను కాలరాయటం అవుతుందని, కులమతాల మద్య అల్లర్లు రేపే ప్రయత్నం జరిగిందని అన్నారు. ఈ ప్రకటన చేసిన రాజాసింగ్‌పై చట్ట పరంగా చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేసిఆర్‌ను పరామర్శించిన మాజీ ఎంఎల్ఎ గండ్ర

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసిఆర్‌ను సోమవారం భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసిఆర్‌ను గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసిఆర్ ఆరోగ్యం త్వరగా కొలుకోవాలని కోరారు.

## సైన్స్ ఫేయిర్‌ను విజయ వంతం చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త

డిసెంబర్ చివరి వారంలో జరుగబోవు జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్ కోరారు. సోమవారం పట్టణంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో నిర్వహించే సమావేశం కోసం ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ సైన్స్ ఫేయిర్‌కు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంకు ట్రాస్మ అధ్యక్షులు సంపత్, సెక్రటరీ సంపత్‌రావు, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు, శ్రీనివాసరెడ్డి, రాజ్‌మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విప్లవ పార్టీల ఐక్య వేదిక సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీయుఎస్ఐ కార్యాలయంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, సీపీయుఎస్ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గం నుండి కాంగ్రేస్ పార్టీ నుండి గెలుపొందిన గండ్ర సత్యనారాయణరావుకు విప్లవ అభినందనలు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విప్లవ పార్టీల సంఘంను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆకునూరి జగన్, కసరవెల్లి కుమార్, సాద శ్రీనివాస్, దారకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇన్‌కంటాక్స్ రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తాం

భూపాలపల్లి, డిసెంబర్11, (ప్రభాతవార్త

సింగరేణి కార్మికులకు ఇన్‌కంటాక్స్ రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తామని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబందించిన అనేక డిమాండ్లను మెనిఫేస్టోలో చేర్చటం జరిగిందని, ప్రధానంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఆదాయపు పన్నును సింగరేణి సంస్థ ద్వారా రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తామని కేంద్ర మంత్రి ఇప్పటికే ప్రకటించటం జరిగిందని అన్నారు. బిఎంఎస్ పోరాట ఫలితంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం విషయంలో ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల శ్రమతో వస్తున్న ఆదాయం నుంచి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 5 వేల కోట్లు రాయల్టి రూపంలో చెల్లించటం జరుగుతుందని, అందులో నుండి 600 కోట్లు ఆదాయపు పన్ను రియంబర్స్‌మెంట్ చెల్లించటం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు పాలక ప్రభుత్వాలు రియంబర్స్‌మెంట్‌ను ఎందుకు చేయించలేక పోయారని ప్రశ్నించారు. సాద్యపడే డిమాండ్‌ను పరిష్కరించటంలో ఎందుకు పట్టించుకోవటం లేదని అన్నారు. ప్రవేటీకరణ విషయంలో ఇప్పటి వరకు గుర్తింపు అధికారంలో కొనసాగిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టీబీజీకేఎస్‌లు మొసలి కన్నీరు కార్చుతున్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీల మద్దతుతో ఉన్న యూపిఏ ప్రభుత్వం 218 బొగ్గు బ్లాకులను ప్రవేట్ పరం చేశారని, అప్పుడు 1లక్ష 86 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రాజకీయ కారణాలతో సింగరేణి భ్రష్టుపట్టించిన రాజకీయ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల నాయకులకు ఈ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులను ఈ సందర్బంగా కోరారు. ఈ సమావేశంలో నాయకులు వి సుజేందర్, రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, కటకం శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, డి సమ్మయ్య, భాస్కర్, అల్లం శ్రీనివాస్, పని రమేష్, గట్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ నాయకులపై ప్రతీకార చర్యలు నిలిపివేయాలి

మహబూబాబాద్,డిసెంబర్11,(ప్రభాతవార్త

రైతాంగ నాయకులపై ప్రతికార చర్యలు నిలిపివేస్తూ రైతులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని సంయుక్త కిసాన్‌మోర్చ జాతీయ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వినర్, అఖిలభారత రైతుకూలీసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. ఎస్‌కెయం పిలుపు మేరకు సోమవారం జిల్లాకలెక్టర్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రైతువ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటుధర చట్టం తీసుకరావాలని, పంటలభీమా, రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా మరణించిన రైతుకుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని, నూతన విద్యుత్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, లకింపూర్ కేరి హత్యాకాండకు బాధ్యులైన అజయ్‌మిశ్రా, ఆసిస్‌మిశ్రాలపై చర్యలు తీసుకోవాలని, రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ఇచ్చిన హామిని అమలుపరుచాలని అన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను మానుకోవాలని రైతాంగానికి ఇచ్చిన హామిలను తత్కారం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌కెఎం సమన్వయ కమిటీ నాయకులు గునిగంటి రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జు దేవేందర్, సత్యనారాయణ, చింతకుంట్ల వెంకన్న, సత్యనారాయణ, ముంజంపల్లి వీరన్న, నల్లు సుధాకర్, సక్రు, ఊడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మహబూబాబాద్,డిసెంబర్11,(ప్రభాతవార్త

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మహబూబాబాద్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్‌పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, పట్టణ మాజీ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు గుగులోతు హరినాయక్, మాజీ జెడ్పీటిసి సభ్యులు జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వరచారి, పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, జిల్లా ఓబిసి నాయకులు మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, సంపంగి రామచంద్రు, పల్లపు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటిస్థానంలో ఉంచుతా

-ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్

మరిపెడ,డిసెంబర్11,(ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉంచి ఆదర్శ డోర్నకల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. నూతనంగా డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి మరిపెడ పట్టణానికి వచ్చిన సందర్భంగా ప్రజలు, నాయకులు గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటి పరిధిలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ప్రజలు నన్ను అత్యంత మెజార్టీతో గెలిపించినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి రుణం ఎప్పటికి తీర్చుకోలేనన్నారు. నియోజకవర్గంలో నిరంకుశ నియంతృత్వ పాలన అంతమైందని ప్రజాపాలన వచ్చిందని అన్నారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టాలని చూసినా, ఎన్నోరకాలుగా ప్రలోభాలకు గురిచేసినా, డబ్బు, మద్యం ఎరచూపినా డోర్నకల్ ప్రజలు రెడ్యానాయక్‌కు గుణపాఠం చెప్పి నాకు బ్రహ్మరథం పట్టారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నా వద్దకు రావాలని తెలిపారు. మూడు నెలల్లో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను నెరవేర్చడం ఖాయమన్నారు. ఇప్పటికే రెండు హామిలను నెరవేర్చామన్నారు. మహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాల్లో తిరిగే అవకాశం లభించిందన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10లక్షలకు పెంచామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకాన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. సామాన్యులు సైతం సమస్యల పరిష్కారానికి నేరుగా నా వద్దకు రావాలని కోరారు. ఏ నాయకుడి సిఫారసు అవసరం లేదన్నారు. ప్రజలకు సేవ చేయడమే నా అదృష్టంగా భావిస్తానన్నారు. ఈ విజయోత్సవ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి, రఘువీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, మాలోతు నెహ్రూనాయక్, తాజుద్దీన్, బట్టునాయక్, అంబరీష, ఐలమల్లు, దేవేందర్‌రెడ్డి, అఫ్జల్, ఏడు మండలాల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికలకు యంత్రాంగం సిద్దంగా ఉండాలి

మహబూబాబాద్,డిసెంబర్11,(ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం ఐడిఒసిలోని ఎన్.ఐ.సి.వీడియో కాన్ఫరెన్స్ హాల్లో త్వరలో జరుగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పటిష్టమైన నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్దంగా ఉండాలని కలెక్టర్‌లను ఆదేశించారు. ఈవిఎంలు, వివిప్యాట్‌లు వేరువేరుగా ఏర్పాటు చేసి మరోకసారి చెకింగ్ చేపట్టాలన్నారు. 2024జనవరి 1వ తేదీని దృష్టిలో ఉంచుకొని ఓటర్లు జాబితా సవరింపులో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై పక్కా ప్రణాళికతో ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ ఓటరు జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలిస్తామన్నారు. తొలగించిన ఓటర్ల వివరాలు సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలిస్తామన్నారు. డూప్లికేట్ ఓటర్ల తొలగించ చేసేందుకు చర్యలు తీసుకుంటామని 100సంవత్సరాలు దాటిన ఓటర్లను మరోకసారి పరిశీలిస్తామన్నారు. మృతుల ఓటర్ల నమోదు రిజిస్టర్ల వారిగా పరిశీలించి సాక్ష్యాలు సేకరించి యదార్థమని నిర్ధారించుకున్న తర్వాతనే తొలగింపచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వి.సిలో ఎన్నికల విభాగం తహశీల్దారు పవన్‌కుమార్, సిబ్బందిరంజిత్ పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## 14న జాబ్‌మేళా

మహబూబాబాద్,డిసెంబర్11,(ప్రభాతవార్త

ఉపాధి, శిక్షణశాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఈ నెల 14న జిల్లా సమీకృత కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ నందు మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు ప్రదేశాల్లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా 12వేల నుండి 15వేల పారితోషకంతో పనిచేయుటకు ఇంటర్ ఆపైన విద్యార్హత కలిగి 21సంవత్సరాలు పైబడిన పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకు సంస్థ మేనేజర్ రోహన్‌పటేల్ నెంబర్:8886192222 ఫోన్‌లో సంప్రదించాలన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీపై విచారణ చేపట్టాలి

మహబూబాబాద్,డిసెంబర్11,(ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల అక్రిడిటేషన్‌కార్డులపై విచారణ చేపట్టాలని జర్నలిస్టు జంగిలి మధు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సంబంధిత వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 239జీవో ప్రకారం 2022-24సంవత్సరానికి ఒక మీడియా సంస్థలో పనిచేసి మరో మీడియాలో అక్రిడిటేషన్ కార్డులు పొందినవారిపై, కోర్టుకేసులు ఉన్నవారికి, ప్రైవేట్ ఉద్యోగులకు, మటన్, చికెన్‌షాప్, మీడియా సంస్థలో పనిచేయని కిరాణాషాప్ మర్చంట్ వారు పొందిన అక్రిడిటేషన్ కార్డులపై పూర్తి విచారణ చేపట్టాలన్నారు. 239జీవో ప్రకారం ప్రతి మూడునెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరుగాల్సి ఉండగా ఇంతవరకు అది జరుగడం లేదన్నారు. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి తనకు అనుకూల మైన వారికి ఎలాంటి అర్హతలు లేకున్నా కార్డులను మంజూరు చేశారని ఆరోపించారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వివిధ మీడియాసంస్థల్లో పనిచేస్తూ అర్హులైన వారికి, ఇంకా అక్రిడిటేషన్ కార్డు పొందని వారికి నూతన కార్డులు మంజూరు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



కురవి,డిసెంబర్11,(ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రామచంద్రునాయక్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడలో ఎమ్మెల్యే నిర్వహించే విజయోత్సవసభకు కురవి నుండి నాయకులు, కార్యకర్తలు బైకుర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజేంద్రకుమార్, వీరభద్రంగౌడ్, మేక దామోదర్‌రెడ్డి, రాములునాయక్, నాగేశ్వర్‌రావు, వీరభద్రం, మోహన్‌రావు, ఆనందం, చిన్నం గణేష్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో లక్షబిల్వార్చన

కురవి,డిసెంబర్11,(ప్రభాతవార్త

మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే లక్షబిల్వార్చన కార్యక్రమం హైద్రాబాద్ వాస్తవ్యులు పొన్నాల సందీప్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమంలో భాగంగా స్వామివారికి గణపతి పూజ పుణ్యాహవచనం, మండపారాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారికిఇ ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం లక్షబిల్వార్చన కార్యక్రమ నిర్వహించిన పొన్నాల సందీప్ కుటుంబ సభ్యులను ఆలయ సాంప్రదాయం ప్రకారం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, శ్రీనివాసులు, విజయకుమార్, పుణ్యమూర్తి, రవితేజ, శివుడు, వేద పండితులు అభిలాష్, బాలకృష్ణ, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కల్సిన హోన్మంతు



నెల్లికుదురు,డిసెంబర్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళినాయక్ ఇటీవల అఖండ మెజారిటితో గెలిసి, అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి, మానుకోట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన మున్నూరుకాపు మండ ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సలుగు హోన్మంతు ఎమ్మెల్యే మురళినాయక్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి, శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హోన్మంతు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీల పట్ల సబ్బండ వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 24గంటల్లోనే మహిళలకు ఉచితబస్ సౌకర్యం,రాజీవ్ ఆరోగ్యశ్రీలో రూ.10లక్షలతో అందచేస్తున్నట్లు ప్రకటించడం పట్ల ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు

తొర్రూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త

తొర్రూరు హరి హరక్షేత్రం అయ్యప్ప స్వామిదేవాలయంలో సోమవారం రోజున ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర వ్వహించారు.ఈ దేవాలయంలో కొలువై ఉన్న సాక్షాత్తు సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదుట కార్తీకమాస సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత్రాలు నిర్వహించామని ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రత పూజలు ఆచరించారు.మన ప్రాంతంలో ఉన్నటువంటి ఏకైక సత్యనారాయణ స్వామి ఆలయం మన తొర్రూరు హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలోని కొలువై ఉందని,ప్రతి భక్తులు ఈఆలయంలో ఏ రోజైనా ఉచితంగా సత్యనారాయణ వ్రత్రములు చేసుకొనవచ్చున్నారు. భక్తులు,స్వాములు అయ్యప్ప స్వామి దేవాలయం దర్శనం చేసుకొని కన్నెమూల గణపతి, మాలికాపురత్తమ్మ, సుబ్రహ్మణ్యస్వామి, నాగరాజు, సత్యనారాయణ సా వ్వమి,రామలింగేశ్వరుడు,సరస్వతి,హనుమాన్ దేవతలను దర్శించుకొని ఆయా దేవతల ఆశీస్సులు పొందాలన్నారు.ఈ పూజకు ఆలయ ట్రస్ట్ మెబర్లు,ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అయ్యప్ప మాలధారులు,భక్తులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా అయ్యప్పస్వామి ఊరేగింపు

ఇనుగుర్తి,డిసెంబర్ 11, ప్రభాతవార్త



మండల కేంద్రంలో అయ్యప్పస్వాముల నగరకీర్తన సోమవారం అంగరంగ వైభోవంగా నిర్వహించారు. ఉదయం లక్ష్మినర్సింహస్వామి దేవాలయం నుండి ప్రారంభించిన అయ్యప్పస్వామి రథయాత్ర గ్రామంలో పురవీదుల గుండా ఎంతో శోభాయమానంగా అయ్యప్పస్వామి ఊరేగింపు భక్తులు మంగళహారతులు,కొబ్బరికాయలు కొట్టుచుండగా గ్రామంలోని వీదివీదిన కలియతిరిగారు.అనంతరం నరసింహస్వామి కళా మండపంలో మహాపడిపూజ నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో వేదపండితులు తిరునగిరి కృష్ణమాచార్యులు వేదమంత్రాలతో స్వామివారికి పంచామృత,పూలాభిషేకం నిర్వహించి 18మెట్లతో ఏర్పాటు చేసిన పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వాములు లింగాల నర్స య్య,గాజుల శ్రీను,బైసా ఉపేందర్,గంజి అశోక్,వేముల నరేష్,వెంపటి సందీఫ్,దోరం చందు,తమ్మపల్లి పవన్,గంజి వీరేందర్‌రెడ్డి,కూటికంటి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు మృతి

నర్సింహులపేట,డిసెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని జగ్గుతండాలో ఆర్థిక ఇబ్బందులతో రైతు మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం...తండాకు చెందిన ఆజ్మీర శ్రీను (42) తనకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో మిర్చిపంట సాగుచేశాడు.తోటకు గుబ్బతెగులు సోకడంతో అప్పుచేసి మందులు పిచుకారీ చేశాడు.అప్పులు తీరకపోగా,పంట నష్టం కావడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుని బార్య రజిత పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డోర్నకల్ ప్రజలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నర్సింహులపేట,డిసెంబర్ 11, ప్రభాతవార్త



ఎన్నికల్లో తనను అశీర్వధించి గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,కష్ట సుఖాల్లో అండగా ఉంటామని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.సోమవారం విజయోత్సవ ర్యాలీని దంతాలపల్లి మండల కేంద్రం నుండి రోడ్‌షో నిర్వహించి నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం, బీరిశెట్టిగూడెం, వంతడుపల, పెద్దనాగారం స్టేజి,గోపతండాల్లోని ప్రజలను కలుసుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు తనను అశీర్వధించి బారీ మెజారిటీతో గెలిపించారన్నారు. తనకోసం కష్టపడ్డ ప్రజలకు తాము అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్,జిల్లా నాయకులు సోమిరెడ్డి, లింగారెడ్డి, రఫీ, రామకృష్ణ ,రాజశేఖర్,ఎస్‌కె ఖాన్,మల్లయ్య, ఐలయ్య,వాసు, భద్రయ్య, యాకయ్య, రణధీర్‌రెడ్డి, వెంకన్న, రాజేందర్,సీతారాం నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి పదవికి రాజీనామ

పెద్దవంగర,డిసెంబర్11,ప్రభాతవార్త

మండలంలోని పెద్దవంగర స్థానిక ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్ తన పదవికి రాజీనామ చేసి రాజీనామ పత్రాన్ని సోమవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో అందజేశారు. శ్రీనివాస్ రాజీనామను జిల్లా పరిషత్ సీఈవో రమాదేవి అమోదించడం జరిగిందని ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నేడు నిర్వహించతల పెట్టిన ఇల్లందు నియోజకవర్గ శాసనస భ్యులు కోరంక నకయ్య విజయోత్సవ ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నవంబర్30న జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి నియోజకవర్గ ప్రజలు ఆశ్వీర్వదించి అత్యధిక మెజార్టితో కాంగ్రేస్‌పార్టి అభ్యర్థిగా కోరం కనకయ్య గెలిపించారని, ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మంగళవారం గార్ల మండలానికి రానున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మద్యాహ్నాం 2గంటలకు మండల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షసమావేశంలో పాల్గొంటారని పెర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారి విజయోత్సవ ర్యాలీ నిర్వహించబడునని పార్టి మండల సీనియర్‌నాయకులు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటిచైర్మన్, డైరక్టర్లు, వార్డుసభ్యులు, మహిళానాయకురాలు, మైనార్టిసెల్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి అన్నపూజ

### -కార్తిక చివరిసోమవారం పోటెత్తిన శివాలయాలు

గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్దలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తికమాసోత్సవంలో భాగంగా చివరి రోజు సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తులు తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆచరించి శివుడిని దర్శించికొని పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. మండల కేంద్రంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలోని రామలింగేశ్వరస్వామికి భక్తుడు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు 18రకాల అమృత ద్రవాలు సమర్పించగా అర్చకులు చిదంబరం స్వామి వేదమంత్రాలు వల్లిస్తు శివుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రాలతో ఆలయావరణంలోని కోనేటిగంగా జలంతో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ, గంధం, పూలు, పండ్లు, సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలంటు స్నానం ఆచరించి మడికట్టుకుని శుచిశుభ్రతతో వండిన అన్నంను భక్తులతో కలిసి వేదమంత్రోత్స రణాలు ఉచ్చరిస్తు శివలింగానికి అద్ది విఘ్నేశ్వరుడి రూపంగా తయారు చేశారు. స్వామివారికి అమ్మవారలకు, నందివాహనానికి కన్నుల పండువగా అన్నాబిషేకం(అన్నపూజ) నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ప్రవీణ్‌కుమార్‌శర్మ మాట్లాడుతు కార్తికమాసంలో శివపూజలో అన్నలింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆవుపాల పెరుగుతో కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం, శివలింగాలు, నంది ఆకృతులను తయారు చేసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్నముతో అభిషేకించినా అధికార ప్రాప్తి, మోక్షము, దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు. అర్చనానంతరం ప్రసాదముగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులైనారని తెలిపారు. సాయంత్రం అమ్మవారికి మహిళా భక్తులతో ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు సునిల్, సాయి, చింటు, సుందర్, మణికంఠ, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, శ్రావణి, అనుప్రియ, సాయి మణికంఠ, వీరబత్తిని శ్రీనివాసరావు సునిత దంపతులు, మహిళా భక్తులు, తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికచేయూత

గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని చాపలమార్కెట్ సమీపంలో గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కొండ శేఖర్‌కు పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆర్థిక చేయూత అందించారు. సోమవారం బాదితుఢి నివాసంలో చైర్మన్ దుర్గాప్రసాద్ నేను సైతం అంటు కాంగ్రేస్‌పార్టి నాయకులతో కలిసి శేఖర్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలను తెలుసుకొని వైద్యపరీక్షల నిమిత్తం 5వేల రూపాయల నగదుతో పాటు బలవర్ధకమైన పండ్లు అందించారు. మెరుగైన వైద్యం చేయించుకొని వైద్యుల సలహాసూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని, అధైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి మండల నాయకులు, ఇమ్రాన్, షబ్బీర్‌అలీ, తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# శివాలయంలో కార్తీక సోమవారపు శోభ

**గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

పవిత్ర కార్తీకమాసపు చివరి ఆదివారం రోజు స్థానిక సనాతన శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శివనామస్మరణ మారుమోగింది. ఆరోజు తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని శివపార్వతులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగానికి వివిధ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పంచనాద మంగళహారతులు పట్టారు. సాయంత్రం యదావిధిగా ఆకాశ దీపావిష్కరణ అనంతరం ఆలయంలో మళ్లీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి మహా శ్రింగార హారతి, మహా నైవేద్యం, దీపోత్సవంతో పాటు శివనామ సంకీర్తన నిర్వహించారు. పెద్దెత్తున ఆలయానికి తరలివచ్చిన మహిళా భక్తులు వారు తెచ్చిన తీరొక్క నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. కార్తీకమాస ప్రారంభం నుండి ఆలయంలో ప్రతినిత్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్న క్రమంలో కార్తీపౌర్ణమి వేడుకను కూడా కన్నుల పండుగగా నిర్వహించిన



విషయం తెలిసిందే. కార్తీకమాస ముగింపు కూడా రావడంతో రెండు రోజుల పాటు ఆలయంలో స్వామి వారికి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.

# నూటొక్క టెంకాయలు కొట్టిన కాంగ్రెస్ నాయకులు



**గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావాలని, మానుకోట ఎమ్మెల్యేగా మురళీనాయక్ గెలుపొందాలని మొక్కుకున్న మొక్కులు తీర్చినందుకు మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు శివయ్యకు నూటొక్క టెంకాయలు కొట్టి తమ భక్తిని చాటుకున్నారు. గూడూరులోని సనాతన శివాలయంలో సోమవారం శివపార్వతులను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు గుడి చుట్టు ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభం వద్ద నూటొక్క టెంకాయలు కొట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ దిగ్విజయంగా పాలన కొనసాగించాలని, ప్రజ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేయాలని, ఆ దిశగా సిఎం రేవంత్‌రెడ్డికి భగవంతుడు తగిన శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉమ్మడిజిల్లా ఎంపిటీసీల ఫోరం కన్వీనర్ వేం వాసుదేవరెడ్డి, టౌన్ అధ్యక్షుడు యాకయ్య, సమన్వయకర్త కన్నెబోయిన వెంకన్న, పానుగంటి వీరస్వామితో పాటు పలువురు ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన పద్మశాలి సంఘం



**కేసముద్రం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

మానుకోట ఎమ్మెల్యేగా గెలిచి నూతనంగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ మురళీనాయక్‌ను కేసముద్రం మండల పద్మశాలిసంఘం ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు మానుకోటలో ఆయన క్యాంపు కార్యాలయంలో మురళీనాయక్‌ను కలిసిన సంఘ ప్రతినిధులు శాలువాతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు సామల నర్సయ్యతో పాటు ప్రతినిధులు మామిడాల శ్రీనివాస్, బొద్దుల సతీష్, సామల రమేష్ పాల్గొన్నారు.

## ఆదివాసీల ఏకీకరణకు తుడుందెబ్బ కార్యాచరణ

**గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ఆదిలాబాద్ నుండి అశ్వారావుపేట వరకు ఆదివాసీల ఏకీకరణ కొరకు తుడుందెబ్బ రాష్ట్ర కమిటి ప్రత్యేక కార్యాచరణకు పూనుకుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల పర్యటనలో భాగంగా తుడుందెబ్బ రాష్ట్ర కమిటి ఈనెల 14న గూడూరు మండలానికి కూడా విచ్చేస్తున్న క్రమంలో వారికి సాదర స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గల ఆదివాసీల స్థితిగతులు, విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాలలో వారికి అందుతున్న ప్రాధాన్యతలపై కమిటీ పరిశీలన చేయనుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ప్రక్షాళనతో నాయకత్వ ఏకీకరణకు చర్యలు తీసుకోనుందన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగ పరంగా దక్కాల్సిన హక్కుల పరిరక్షణ, 29 శాఖల్లోని జిఓలను చట్టాలుగా చేయడం వంటి అంశాలపై ధృష్టి సారించి వాటిని అమలు చేయించేందుకు రాష్ట్ర కమిటీ ధృడ సంకల్పంతో ఉందన్నారు. వచ్చే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసీ అభ్యర్థులకు అన్ని పార్టీలు పూర్తి స్థాయిలో స్థానం కల్పించాలని, నామినేటెడ్ పదువులు కూడా ఆదివాసీ అభ్యర్థులతో భర్తీ చేయాలని తుడుందెబ్బ ఏకీకరణ సమావేశంలో తీర్మానం చేయబోతున్నట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆదివాసీల హక్కుల సాధన, గిరిజన చట్టాల సక్రమ అమలు దిశగా ప్రజల విశ్వాసం చూరగొనే విధంగా తుడుందెబ్బ పోరాటాలు కొనసాగుతాయన్నారు.




## మానుకోట జిల్లా అభివృద్ధికి సహకరించాలి

**గూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



ఎక్కువ ఏజెన్సీ ప్రాంతాల పరిధితో ఉన్న మానుకోట జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క తమ వంతు సహకారాన్ని అందించాలని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు నూతనంగా మంత్రివర్గంలో చేరిన సీతక్కను ఆయన సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ప్రజా ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మానుకోట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచే దిశగా చర్యలు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు.

## ఆరోగ్య శ్రీ చేయూత పథకాన్ని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రభాతవార్త-సుబేదారి:**

కాంగ్రెస్ ఎన్నికల గ్యారంటీ హామీల్లో భాగంగా సోమవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆరోగ్య శ్రీ చేయూత పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని విస్తరిస్తూ ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి 10 లక్షల పరిమితితో అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షలకు పెంచింది, ఈ పథకం ఈ నెల 9 తేదీ నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. ఇప్పటిదాకా ఈ పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల వరకు పరిమితి ఉండేదని ఇప్పుడు దీన్ని రెట్టింపు చేశామని, ఇప్పుడు ఈ పథకం అన్ని ఆరోగ్య శ్రీ ఎం ప్యానల్ ఆసుపత్రిల్లో తక్షణమే అమల్లోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్ కుమార్, డిఎంహెచ్ఓ సాంబశివరావు, కెఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ శ్రీమాన్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ విభాగాలకు చెందిన 25దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం, నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ, కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో అధికారులకు, సిబ్బందికి జ్యూట్‌బ్యాగులను కలెక్టర్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ హితంగా మార్చేందుకు అందరు కంకణబద్ధులై ఉందామని, చేతిసంచినే వాడుదామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, వి.రాంమ్మూర్తి, జిల్లా అధికారులు, జిల్లా హరితదళ సమన్వయకర్త గౌసియా, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ సిక్తా పట్నాయక్‌నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త-సుబేదారి:**

హనుమకొండ సుబేదారిలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొదటిసారి ప్రమాణస్వీకారాన్ని ముగించుకొని హనుమకొండకు విచ్చేశారు.సోమవారం ఉదయం ఎమ్మెల్యే హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్, కాజీపేట ఎమ్మార్వో హౌసింగ్ రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రజావాణిలో స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

ప్రజావాణి ప్రజల నుంచి స్వీకరించిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో 47 దరఖాస్తులు రాగా ఎక్కువ పెన్షన్, భూ సమస్యలపై ఉన్నాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసి త్వరితగతిన ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరించ లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారుడికి రాత పూర్వకంగా తెలపాలని, అలాగే మళ్లీ ప్రజావాణికి రాకుండా చూడాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఎంఓ రాంరెడ్డి, డిఆర్డీఓ సంపత్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో బాధితులు పలు సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర భ్ంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి ప్రతి దరఖాస్తుపై అర్జీదారులు విన్నవించిన సమస్యలను అధికారులు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారుల కలెక్టర్ ఆదేశించారు. ఒక సారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుడు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో 9 రెవెన్యూ, 5 మిగతా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేడారం జాతర 2024 సమీపిస్తున్నందు ప్రారంభించిన సివిల్ వర్క్స్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య, డిపిఓ వెంకటయ్య, సిపిఓ ప్రకాశ్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ తుల రవి, ఏటిడిఓ దేశీరాం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అధికారి రాములు, అరవింద్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వర్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమార స్వామి, సంబంధిత జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**భూపాలపల్లి, డిసెంబర్11, ప్రభాతవార్త:**

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు కోరారు. కృష్ణాకాలనీ సింగరేణి సేవా భవన్‌లో సోమవారం వృత్తి శిక్షణ తరగతులను ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు సేవా అధ్యక్షురాలు మాదవి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ప్రతి ఏటా వివిధ వృత్తి శిక్షణ తరగతులను నిర్వహించటం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ వాసవిప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, సేవా కార్యదర్శి లక్షణ్మ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# భగీరథ పనులు గోల్‌మాల్ ..

**ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్‌లు**

**నీళ్లగేజ్ చూసే సోలర్లు ఎత్తుకెళ్ళిన దుండగులు**

**ఏడాది కాలంగా గ్రామాలకు భగీరథ నీళ్ళు**

**గ్రామపంచాయతీ నీళ్లే ప్రజల దాహం తీరుస్తున్న వైనం**

**మేడారం, ప్రభాతవార్త :**

ప్రజలకు త్రాగునీళ్ల కోసం ప్రభుత్వం భగీరథ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో పనులు గోల్‌మాల్ చేసిన ఉదాంతం చోటుచేసుకుంది. మండల కేంద్రం నుండి గ్రామాల్లోకి నీటి సరఫరా గేజ్‌ను కనుక్కొనేందుకు రూ.2.5లక్షలతో ఆరు సోలార్‌లను కొనుగోలు చేశారు. కాటాపురం ఏరియాకు నార్లాపురం, లింగాల, బయ్యక్కపేట, మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకు వద్ద రెండు సోలార్‌లను అమర్చారు. కరెంటు సరఫరాకు బదులుగా వీటిని పైపులైన్‌పై పెట్టారు. మూడు నెలల అనంతరం ఈ సోలార్‌లు మాయం కావడం జరిగింది. వీటిని ఎత్తుకెళ్ళింది దుండగులా ..? లేక సంబంధిత శాఖ అధికారులా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పనులు కూడా ఇష్టారాజ్యంగా చేసి వదిలేశారు. మండలం పరిధిలోని నాలుగు క్లస్టర్‌లలో కూడా ఇదే విధంగా ఉన్నాయంటున్నారు.

**ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీరు ఏవి**

ఏడాది కాలంగా గ్రామాల్లో త్రాగునీళ్లు ఏవి అని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యను అధికారులు వట్టించుకోకపోవడం ఎంతమవరకు సమంజసం అని నిలదీసిన దాఖలాలు కూడా ఉన్నాయి. మండల సభలో సైతం ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు ప్రశ్నించారు. ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేశారు. మళ్ళీ మండల సభ రానే వచ్చింది. ఇప్పటికి కూడా త్రాగునీటి సమస్యను తవ్వించుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో త్రాగునీళ్ళు సమస్యను గ్రామపంచాయతీలే తీరుస్తున్నాయి.



**నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా**

నీళ్ళ పనుల పేరుతో నిధులు వృధా చేయడమే జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మండలంలోనే కాకుండా ఇంకా చాలా మండలాల్లో చేపట్టిన పనుల్లో నిధులు దుర్వినియోగం చేశారని విమర్శలు వస్తున్నాయి. నాణ్యత లేని పైపులు వేసి పగిలి పోయాయని ఆయా గ్రామాల్లో ప్రజలు తెలిపారు. కాటాపురం, గంగారం, ఇందిరానగరం, తాడ్వాయి గ్రామాల్లోనే పనులు ఈ విధంగా ఉన్నాయి. ఇంకా లోతట్టు గ్రామాల్లో పనులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలుస్తుందంటున్నారు. పైప్‌లైన్‌ను అధికారులు కొనుగోలు చేసేటప్పుడు నాసిరకంగా చేసి డబ్బులు మిగిల్చికున్నారని, అందుకనే పైపులు పగిలాయని అంటున్నారు.

